కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలంగాణ తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :10 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఏప్రిల్ 23, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

– పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ

**హైదరాబాద్, ఏప్రిల్ 22(తెలుగు - వెలుగు):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్(రాష్ట్ర ప్రభుత్వం)ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతి యుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భ ంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా–తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.




## కాశ్మీర్‌లో పేట్రేగిన ముష్కరులు

- కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**శ్రీనగర్,ఏప్రిల్ 22(తెలుగు - వెలుగు):** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాట కులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి

వివరాలు 2లో





## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

**న్యూఢిల్లీ,22(తెలుగు - వెలుగు):**సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు

వివరాలు 2లో

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



**హైదరాబాద్,22(తెలుగు - వెలుగు):** తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో

వివరాలు 2లో

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు



## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

☛మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం☛అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం☛లగచర్ల బాధితులకున్యాయం చేయాలి☛లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం☛మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 22(తెలుగు - వెలుగు):** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయి స్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తు న్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపి వేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ–ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు.

వివరాలు 2లో



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

- భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, 22(తెలుగు - వెలుగు):** ప్రభుత్వ ఆలోచన లు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి

వివరాలు 2లో



## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

- జమ్ముకశ్మీర్‌కు హోంమంత్రి అమిత్ షా

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

☛మజ్లిస్, బిజెపి మద్యే పోటీ

☛భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్, ఏప్రిల్ 22(తెలుగు - వెలుగు):** హైదరా బాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబం ధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటి స్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన

వివరాలు 2లో

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

(మొదటి పేజీ తరువాయి)

68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.అయితే ఈసారి టాప్–10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝూ, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు– చేశారు. ఎన్ని కకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు– చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగ నున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు

**● 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక**



**హైదరాబాద్, ఏప్రిల్ 22(తెలుగు – వెలుగు):** తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణో గ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది.ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు నంచి 3 రోజుల పాటు– 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

**- దొంగతనం చేసిన యూపివాసుల పట్టివేత**

**హైదరాబాద్, ఏప్రిల్ 22(తెలుగు – వెలుగు):** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్92లో పొన్నాల లక్ష్మయ్య తన సతీమణి అరుణాదేవి నివాసం ఉంటు–న్నారు. జనవరి 10న సమీపంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి వెళ్లి వచ్చారు. మరుసటి రోజు ఉదయం బెడ్రూమ్ తలుపులు, కబోర్డు తెరిచి ఉన్నట్లు– గుర్తించారు. అల్మారాలో భద్రపరిచిన రూ.10లక్షల బంగారు ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు కనిపించకపో వడంతో అరుణాదేవి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

(మొదటి పేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు.విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలిన డకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమా చారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్ బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్య దర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయే షన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు– చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటిం గ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్ర మార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధిత ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ– సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ–ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు– సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ–, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు– కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

**● పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 22(తెలుగు – వెలుగు):** నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్‌లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు– గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్‌లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ– తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

**● జమ్ముకశ్మీర్‌కు హెూంమంత్రి అమిత్ షా**



**శ్రీనగర్, ఏప్రిల్ 22(తెలుగు – వెలుగు):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇవాళ పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని అమిత్‌షాను ప్రధాని ఆదేశించారు.ఈ ఉగ్రదాడిపై అమిత్ షా స్పందిస్తూ.. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించిందన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించానని చెప్పారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం తాను శ్రీనగర్ వెళ్తున్నానిని వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర హెూంమంత్రి ట్వీట్ చేశారు.కాగా ఈ ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదని సోషల్ మీడియా వేదికగా ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు.

తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం, 23 ఏప్రిల్ 2025

GENERAL NEWS



## సివిల్స్ ర్యాంక్ సాధించిన షాద్ నగర్ యువతి

**షాద్ నగర్:**యుపిఎస్సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ విద్యార్థిని రాణించారు. షాద్ నగర్ లోని టీచర్స్ కాలనీకి చెందిన రాఘవేందర్ రావు (రఘు) కుమార్తె ఇంద్రార్చిత కొంతకాలంగా సివిల్స్ ప్రిపేర్ అవుతోంది. తాజా గా విడుదలైన యుపిఎస్సి ఫలితాల్లో 739 ర్యాంక్ సాధించింది. పట్టుదలతో చదివి ర్యాంక్ సాధించడం పట్ల షాద్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియాలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన విద్యార్థిని మెరుగైన ఫలితం సాధించడం విశేషం.

## ఎంపీ పురంధేశ్వరికి ఎమ్మెల్యే నల్లమిల్లి శుభాకాంక్షలు



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జన్మదినోత్సవం సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఎంపీ పురంధేశ్వరిని హైదరాబాద్ లో తమ నివాసంలో ఎమ్మెల్యే నల్లమిల్లి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో సుమిత్ర ప్రభంజనం...

**తెలుగు-వెలుగు ప్రతినిధి:చేర్యాల:** చేర్యాల మున్సిపాలిటీ కేంద్రం లో ఉన్న సుమిత్ర జూనియర్ కళాశాల విద్యార్థులు మార్చి- 2025 లో జరిగిన వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించినారు. వీరిలో బైపీసీ విభాగం లో 988/1000 మార్కులతో రూహియా ఫాతిమా,ఎంపీసీ విభాగంలో 965/1000 మార్కులతో పసునూరి అభినవ్ రెడ్డి,సిఈసి విభాగంలో 967/1000 మార్కులతో తానియా ప్రథమ స్థానాలలో నిలిచారు. వీరితో పాటు 960 మార్కులతో మహేక్, 946 మార్కులతో నిషాత్ తనీన్, 946 మార్కులతో ఆఫషా జరీన్, 945 మార్కుల తో బుద్ది మౌనిక, 934 మార్కులతో సడాఫ్ సుల్తానా, 898 మార్కులతో అర్షియా, 892 మార్కులతో పచ్చిమడ్ల శృతి ఉత్తమ ప్రతిభ కనపర్చినారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బేజాడి రాంరెడ్డి, డైరెక్టర్లు గోపు ఆరోగ్యరెడ్డి, కర్క తిరుపతి రెడ్డి, శ్రీరామ్ రమేష్, కృష్ణమూర్తి, రమేష్ మరియు అధ్యాపకులు అభినంధించినారు.అత్యుత్తమ ఫలితాల సాధన కు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

## శంకర్ పల్లికి వాహన రిజిస్ట్రేషన్ ఆఫీస్ తేవాలి



**తెలుగు వెలుగు ఏప్రిల్ 22: శంకర్ పల్లి:** అన్ని గవర్నమెంట్ ఆఫీస్ లు ఉన్నాయి. కానీ RTA office లేదు.అన్ని వాహనాల రిజిస్ట్రేషన్లు శంకర్పల్లిలోనే జరగాలి వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా శంకర్పల్లికి ఒక జోనల్ ఆఫీస్ ను ఆర్టిఏ నుంచి చేయాల్సిందిగా కోరుకుంటున్నాను. అన్ని రకాల వాహన షో రూమ్ లో వచ్చాయి శంకర్పల్లి టౌన్ సెంటర్ గా పెరిగిపోతుంది. జనవాహిని పెరిగిపోతుంది కావున గవర్నమెంట్ ఆలోచించి శంకర్పల్లి మండల కేంద్రంగా ఒక రిజిస్ట్రేషన్ ఆఫీస్ ను వాహనదారులకు అందుబాటులో తీసుకురావాలని కోరుకుంటున్నానుఅన్ని రకాల రిజిస్ట్రేషన్లు శంకర్ పల్లి లోనే జరుగుతున్నాయి.కాబట్టి ప్రభుత్వం చోరవ చూపి కొత్తగా వాహన రిజిస్ట్రేషన్ ఆఫిస్ ను కూడా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుకుంటున్నాను

## షాద్ నగర్ ఇంటర్ ఫలితాల్లో "విజ్ఞాన్" విజయకేతనం




**షాద్ నగర్:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో షాద్ నగర్ విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణ ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపాల్ వి.విశ్వనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.ద్వితీయ సంవత్సరంలో... ఎంపీసీ విభాగంలో..... సయ్యద్ ఫైజాన్ అలీ-994/1000 (టౌన్ టాపర్-1),బిపిసి విభాగంలో ఆర్.చందన - 993/1000 (టౌన్ టాపర్-1),సీఈసీ విభాగంలో సాహితి - 982/1000 (టౌన్ టాపర్-1),ఎంఇసి విభాగంలో ప్రంజల్ షా - 973/1000 (టౌన్ టాపర్-1), వీరితోపాటుఎంపీసీ లో బి. చందన , గ్రీష్మా (ఇద్దరికి) 989/1000,బిపిసి 5 3.555 985/1000, ? 983/1000,సిఇసి లో శిరీన్ 959/1000, గౌసియాబాను 954/1000 అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.ప్రథమ సంవత్సరంలో...ఎంపీసీ విభాగంలో ఎం.రాజేశ్వరి %ు% రియా సర్కార్ (ఇద్దరికి) - 467/470 (టౌన్ టాపర్-1),బిపిసి విభాగంలో ఎం.సహస్ర - 436/440 (టౌన్ టాపర్-1),సీఈసీ విభాగంలో గౌతమ్ రెడ్డి %ు% జోహ బతుల్ (ఇద్దరికి)-494/500 (టౌన్ టాపర్-1),ఎంఇసి విభాగంలో భవిత 488/500 (టౌన్ టాపర్-1) లతోపాటుఎంపీసీ లో షణ్ముఖ ప్రియ-466/470,బిపిసి 5 ??.? - 428/440, 2 -427/440, సిఇసి లో మౌనిక - 490/500,ఎంఇసి లో ఆషీష్ కుమార్ 480/500 తదితరులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాలకు సహకరించిన కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులకు, యాజమాన్య సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో "ప్రతిభ బాలికల" జూనియర్ కళాశాల విద్యార్థుల మార్కుల ప్రభంజనం....





**షాద్ నగర్:**మార్చ్ 2025 ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు...అటు జూనియర్ ఇంటర్.. ఇటు సీనియర్ ఇంటర్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో..**ఎంపీసీ విభాగంలో..** 1. విజ్రా-452/4702. K సురేఖ-447/4703. షణ్ముఖ శ్రీ-442/470**బిపిసి విభాగంలో...** 1. కనిస్ ఫాతిమా-425/4402. Afsha Anjum-418/440%3. ఫర్హానా -418/440**ఎంఇసి.. విభాగంలో..** 1. A జ్ఞానీత-488/5002. అంజలీ-488/5003. T అంకిత-486/5004. రహత్ ఫాతిమా-439/500**సిఈసి విభాగంలో..** 1. మదిహ- 442/500 2. షిఫ బేగం-438/500 మొదలగువారు అద్భుత ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో...**ఎంపీసీ విభాగంలో..** 1. సిహెచ్ హర్షిత-987/10002. అంజలీ కుమారీ-982/10003.Y మనస్వి-962/1000**బిపిసి విభాగంలో...** 1. సైదా బేగం -948/1000 2.కే. సింధూజ-941/10003. జి. మనూష-935/10004.షహనాజ్ జిలాని-930/1000**సిఈసి విభాగంలో ...** 1.ఆయేషా భాను-964/1000 2.శిరీష-961/10003. పూజ -933/1000 మార్కులు సాధించారు.. పై మార్కులు లు సాధించడంలో సహకరించిన కళాశాల విద్యార్థులకు,వారి తల్లితండ్రులకు,ఉపన్యాసక బృందానికి... కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ రమేష్ గౌడ్ అభినందనలు తెలిపారు

## అన్ని జన్మలలో కల్లా మానవ జన్మే అత్యుత్తమం: డా. కొమ్ము వెంకన్న బాబు

**షాద్ నగర్:**అన్ని జన్మలలో మానవ జన్మే అత్యుత్తమమైనదని, దీనిని సార్థకం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి, రామ్‌నగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో కీర్తిశేషులు అడిషనల్ ఎస్పీ పద్మాకర్ రావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. వెంకన్న బాబు మాట్లాడుతూ...మనిషిగా జన్మించాక ఎంతకాలం బ్రతికామో కాదు, సమాజానికి ఎంత సేవ చేశామన్నదే ముఖ్యం అని పేర్కొన్నారు. మానవ జీవిత విలువలపై పాఠం చెప్పిన ఆయన, కీర్తిశేషులు పద్మాకర్ రావు సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం పిల్లలకు ఉచితంగా పలకలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అలాగే, సీనియర్ సిటిజన్లను సత్కరించి ఘనంగా సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో రాధా పద్మాకర్ రావు, అర్జున్ రావు, సూపర్‌వైజర్ వెంకటమ్మ, టీచర్లు పద్మ, జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాలలో విశ్వభారతి విద్యార్థుల మార్కుల ప్రభంజనం....




**షాద్ నగర్:**మార్చ్ 2025 ఇంటర్ పరీక్ష ఫలితాలలో విశ్వభారతి కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జిల్లా మరియు పట్టణ ర్యాంకులను సొంతం చేసుకున్నారు...అటు జూనియర్ ఇంటర్.. ఇటు సీనియర్ ఇంటర్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచి తమ ఆధిపత్యాన్ని నిలుపుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో..**ఎంపీసీ విభాగంలో..** 1. కార్తికేయని.. 466/470 2. సిరివల్లి..462/470 3. కే భావన..459/470 4. రాజ వర్ధన్..458/470 5. రత్న ప్రియ..458/470 **బైపీసీ విభాగంలో...** 1. మహేష్ నాయక్..436/440 2. మానస.. 435/440 3. సోనీ..432/440 4. అక్షిత..431/440 5. తేజశ్రీ..427/440 **సీఈసీ.. విభాగంలో..** 1. ప్రసన్న..487/500 2. స్రవంతి..481/500 3. అమాన్..476/500 4. భాను శ్రీ..468/500 5. దివ్య. 463/500 **ఎంఇసి విభాగంలో..** 1.. కారుణ్య వల్లి..445/500 మొదలగువారు అద్భుత ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో...**ఎంపీసీ విభాగంలో..** 1. శ్రీ భవాని.. 993/1000 2. భవ్య..990/1000 3. స్ఫూర్తి..988/1000 4. తపస్వి..980/1000 5. సాయి అమృత..970/1000 **బైపిసి విభాగంలో...** 1. గౌరవ్ సింగ్..990/10002. స్ఫూర్తి.. 986/10003. సలోని.. 986/10004.హుమెరా.. 985/1000 5.హర్షవర్ధన్..979/1000 6. శ్రీ గమన.. 976/10006. అక్షయ.. 976/1000**సీఈసి విభాగంలో ..** 1. అబ్దుల్ అజీజ్.. 977/10002. సారా అంజుమ్.. 961/10003. ఆయుష్ పరేక్.. 948/10004. విజయ శంకర్..946/10005. పూజా చౌదరి.. 936/1000**ఎంఈసి విభాగంలో...**1. రాధిక.. 965/10002. సౌమ్య..958/10003. పల్లవి.. 945/1000 మార్కులు సాధించి.. జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించారు.. పై మార్కులు సాధించడంలో సహకరించిన కళాశాల విద్యార్థి విద్యార్థిని విద్యార్థులకు.. పోషకులకు.. ఉపన్యాసక బృందానికి... కళాశాల యాజమాన్యం... మరియు ప్రిన్సిపల్ వి. శివకుమార్ అభినందనలు తెలిపారు.

## బడిబాటలో ఏర్గట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు




**(ఎరుగట్ల మండలం) :** నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్లలో తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, ఏరు గట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను తెలుపుతూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, డిజిటల్ తరగతులను బోధిస్తున్నామని, విజ్ఞాన విహార యాత్రలు చేపడుతున్నామని, సాంస్కృతిక కళా రంగాలలో విద్యార్థులు చక్కని విజయాలు సాధిస్తున్నారని, ఆటపాటలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ముందంజలో ఉన్నారని తెలుపుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమరగిరి కృష్ణాచారి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువమంది పనికి ఆహార పథకం కింద ఉపాధి హామీలో పనిచేస్తున్నారని తెలిసి పాఠశాల ఉపాధ్యాయ బృందం అక్కడికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల గురించి తెలుపుతూ, విద్యారంగాన్ని ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్తుందో తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాల గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలపడం జరిగింది. విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలోకి పంపించాలని, అక్కడే నాణ్యమైన విద్య అందుతుందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తప్పకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోకి పంపిస్తామని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీరుద్దీన్, ప్రసాద్, రాజశేఖర్, విజయ్ కుమార్, రాజనర్సయ్య, ప్రవీణ్ శర్మ, గంగాధర్, గంగా మోహన్, ట్వింకిల్, నరేష్, శ్రీనివాస్, జ్యోతి, సబిత పాల్గొన్నారు.







## దమ్మపేట హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే జారె





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె మూట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా ఇందిరమ్మ బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాలలు తదితర కార్యక్రమాల ద్వారా మౌలిక వసతుల కల్పన, బాలికలకు మరుగుదొడ్లు, ఇంగ్లీష్‌మీడియాంలో విద్యాబోధన, నాణ్యమైన మద్యాహ్నభోజనం ఇతర వసతుల కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయునిగా కత్తి వెంకట సుబ్బారెడ్డి సేవలు మరువ లేనివి

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 22:-** వ్యాయామ ఉపాధ్యాయునిగా కత్తి వెంకట సుబ్బారెడ్డి సేవలు మరువ లేనివని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య కొనియాడారు. మంగళవారం మోడం పల్లె ఉర్దూ ఉన్నత పాఠశాల నందు వ్యాయామ ఉపాధ్యాయుడు కత్తి వెంకటసుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నందు పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కత్తి వెంకటసుబ్బారెడ్డి తన ఉపాధ్యాయ వృత్తికి నూరు శాతం న్యాయం చేయడమే కాక విద్యార్థుల్ని తీర్చిదిద్దడంలో విజయం సాధించారని వివరించారు. సుదీర్ఘకాలంగా సేవలందించిన కత్తి వెంకటసుబ్బారెడ్డి మంచి స్నేహశీల, నిగర్వి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మార్తల సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి

**ఆలూరు ఏప్రిల్ 22:-** పాఠశాలకు సెలవులు కావడంతో హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న కన్న కూతురిని పిలుచుకొని ఇంటికి వస్తున్న తండ్రి వారి వాహనాన్ని లారీ ఢీకొనడంతో తండ్రి కూతుర్లు అక్కడే మృతి చెందారు. మంగళవారం కర్నూలు జిల్లా ఆలూరు మండలం పెద్దహోతూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామానికి చెందిన వడ్డేఈరన్న తన కుమార్తె అయిన శ్రావణి చిప్పగిరి కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది పాఠశాలకు వేసవి సెలవులు కావడంతో కూతురిని పిలుచుకొని ద్విచక్ర వాహనంలో ముత్తుకూరుకు బయలుదేరాడు. పెద్దహోతూరు వద్ద వారి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొంది. తండ్రి కూతురు ఇద్దరూ అక్కడక్కడ మృతి చెందారు. ఈ ఘటన చూపర్లను కంటతడి పెట్టించింది. విషయం తెలుసుకున్న ఆలూరు పోలీసులు సంఘటన స్థలం చేరుకొని ప్రమాద వివరాలను నమోదు శివ పరీక్ష నిమిత్తం తండ్రి కూతుళ్ళంతా మృత దేహాలను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చిప్పగిరి కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయిని, తోటి విద్యార్థినీలు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

**రామాపురం ఏప్రిల్ 22:-** రామాపురం మండ లం, హస్నాపురం గ్రామం, వడ్డేపల్లి కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు చదిపిరాళ్ల కృష్ణారెడ్డి కుమారడు విశ్వనాథ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు వెంటనే సంఘటన స్థలముకు చేరుకొని ఆయన పార్థివాదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారితో వైస్సార్సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తదితరులు.

## ఇంటర్ ఫలితాలలో "శ్రీ సాయి కళాశాల" విద్యార్థుల విజయ కేతనం

● కళాశాల ప్రిన్సిపాల్ రాజెంధర్ సింగ్



**షాద్ నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సాయి కళాశాల విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాదించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రాజెంధర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాల విద్యార్థులలో ఎం.పి. హెచ్. డబ్ల్యు, నర్సింగ్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను బి. సంజన 928, బి. ప్రవళిక 907, యస్. సౌమ్య 867 మార్కులు, ల్యాబ్ టెక్నిషియన్ ద్వితీయ సంవత్సర విభాగంలో 1000 మార్కులకు గాను తస్లీం బేగం 899, రజియా కాటూన్ 888, కే. స్వప్న 837 మార్కులతో ఉత్తీర్ణత సాదించండం జరిగింది. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో ఎం.పి. హెచ్. డబ్ల్యు, నర్సింగ్ విభాగంలో 500 మార్కులకు గాను పి. ఆర్తి 435 మార్కులు, యస్. భవాని 433 కె. రాధిక 433 మార్కులు మరియు ల్యాబ్ టెక్నిషియన్ ప్రథమ సంవత్సర విభాగంలో సుమయ్య తబస్సుం 480, రీమా బేగం 477 మరియు సభావథ్ అంభిక 461 మార్కులతో ర్యాంకులు సాదించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినంధనలు తెలుపుతూ, విద్యార్థుల తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపక భృందానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజెంధర్ సింగ్ ప్రత్యేకంగా అభినంధనలు తెలిపారు.

## ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో మైనార్టీ విద్యార్థుల ప్రభంజనం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** అశ్వరావుపేట మైనార్టీ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదల కాబడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభా కనబరిచి ప్రైవేట్ కళాశాలకు ధీటుగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ద్వితియసంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విద్యార్థిని పీ స్వాతి 986 మార్కులు సాధించే ప్రథమ స్థానం, కే ప్రసన్న 984 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీ నుండి చేతన 981 మార్కులతో ప్రథమ, ఎండి ఆసిఫా 921 మార్కులతో ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీలో అపర్ణ 461 మార్కులతో ప్రథమ, వైనవ్యశ్రీ దుర్గ, సాయిస్ఫూర్తిలు 454 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో ఎస్ ఉష 428 మార్కులుతో ప్రథమ, పి వాణి 420 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. మైనార్టీ కళాశాలకు సంబంధించి ద్వితీయ సంవత్సరంలో 88% మార్కులతో ఉత్తీర్ణత సాధించగా ప్రథమ సంవత్సరంలో 80% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ద్వితియ సంవత్సరంలో 900లకు పైగా మార్కులు 12మందికి, ప్రథమ సంవత్సరంలో 400లకు పైగా మార్కులు 14 మంది విద్యార్థినిలకు వచ్చినట్లు తెలిపారు.

## పిడుగుపాటుతో రెండు గర్భధారణ బర్రెలు మృతి



**గుమ్మడిదల:** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన రైతు కోర్పత్తి కృష్ణకు చెందిన రెండు బర్రెలు మంగళవారం సాయంత్రం సంభవించిన పిడుగుపాటుతో మృతి చెందాయి. ఈ బర్రెలు రెండూ గర్భవతులని, తమపై ఉన్న ఆశలు ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయినట్టు భావోద్వేగంగా తెలిపారు. ఈ అఘటనతో తాను సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తిని కోల్పోయానని వాపోయారు. కఠిన పరిస్థితుల్లో జీవిస్తున్న రైతులు ఇలాంటి నష్టాలను తట్టుకోలేరని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోయిన బర్రెలను చూసి కుటుంబం అంతా కలత చెంది ఉందని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు గమనించాలని తెలిపారు.

## ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రూపొందించిన చట్టమే భూ భారతి: ఎమ్మెల్యే జారె





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెవిన్యూ జిల్లా మండల అధికారుల ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల నిర్వహణ భూముల రిజిస్ట్రేషన్ భూమి హక్కుల రక్షణలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతగా ఆలోచించి ఈ చట్టానికి రూపకల్పన చేయటం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా భూములపై ఉన్న సందేహాలు వివాదాలు నివృత్తి చేస్తూ భూ యజమానులకు న్యాయమైన హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించబోతుందని పేర్కొన్నారు న్యాయబద్ధంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భద్రత కలిగేలా ఈ చట్టాన్ని రూపొందించారన్నారు. భూభారతి రెవెన్యూ చట్టం యొక్క ముఖ్య లక్ష్యాలను ఈ సందర్భంగా తెలియజేశారు. ఇది ఒక పౌరునిగా మీ హక్కులు మీ చేతిలో పెట్టే చట్టం. అందుకే మనం అందరం ఈ చట్టాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఐయుకెఎస్ ద్వితీయ మహాసభ

● 11 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నిక





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఎఐయుకెఎస్) అశ్వారావుపేట మండల 2వ మహసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షుడు కంగాల కన్నయ్య జెండాను ఆవిష్కరించారు. పండ ముత్యాలు, కంగాల కన్నయ్యల అధ్యక్షతన జరిగిన మహ సభలో జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, సహాయ కార్యదర్శి బానోత్ ధర్మలు మాట్లాడుతూ భారత దేశంలో రైతాంగ పరిస్థితి అమ్మ బోతే అడివి కోన బోతే కొరివి లాగ తయారు అయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ పరిస్థితిని మార్చాలి అంటే రైతులు ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతులు పండిరచిన పంటకు కనీస మద్దతు ధరను చట్ట బద్ధత పార్లమెంటులో చట్టం చేయాలని, రాష్ట్రంలో వ్యవసాయ భూములకు సాగునీరు అందించటంలో ప్రభుత్వాలు పాలకులు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నాయని వారు అన్నారు. అనంతరం నూతన కమిటీని 11 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పండా ముంత్యాలు, కార్యదర్శిగా గొంది లక్ష్మణ్‌రావు, కోశాధకారిగా కంగాల కన్నయ్య, ఉపాధ్యక్షులు వాసం పోతురాజు, సహాయ కార్యదర్శిగా సోడెం ముత్యాలులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ముఖ్యనాయకులు వారితో ప్రమాణం చేయించారు. గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, ధర్మల శ్రీరాములు, బాడిస లక్ష్మణరావు, కుంజా అర్జున, భూలక్ష్మి, రాంబాబు, సీతమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి...

● సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో తలపెట్టిన రజతోత్సవ వేడుకలకు ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పార్టీ మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుల ఆదేశాల మేరకు ఎర్రబెల్లి సతీష్ రావు మంగళవారం మార్నింగ్ వాక్ విత్ ఈ ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా పార్టీ మహిళా నాయకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ లోని గణేష్ నగర్ ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కే.సీ.ఆర్ అధ్యక్షతన జరగనున్న పార్టీ రజతోత్సవ సభాకి ప్రజలంతా తరలి వచ్చి సభని విజయవంతం చేయాలని ఎర్రబెల్లి సతీష్ రావు విజ్ఞప్తి చేశారు.







# ప్రపంచ ధరిత్రీ పరిరక్షణ అవగాహన దినోత్సవ కార్యక్రమము

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** ప్రపంచ ధరిత్రీ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని మసీదు బండలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలనందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి D. ఉమాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఎర్త్, సముద్రము, పర్యావరణ శాస్త్ర ఆచార్యులు శ్రీ G. కిషోర్ కుమార్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఏప్రియల్ 22వ తారీఖు నాడు ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు మద్దతును ప్రదర్శించడానికి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం ఎర్త్ డే. భవిష్యత్ తరాల కోసం మన గ్రహాన్ని కాపాడుకోవడంలో మన బాధ్యతను ఇది గుర్తు చేస్తుంది. కాలుష్యం, అటవీ నిర్మూలన, వాతావరణ మార్పు అంతరించిపోతున్న జాతులు వంటి పర్యావరణ సమస్యల గురించి అవగాహన పెంచడానికి ధరిత్రి దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది వ్యక్తులు, సంఘాలు మరియు ప్రభుత్వాలు భూమి యొక్క సహజ వనరులను సంరక్షించడానికి మరియు రక్షించడానికి చర్యలు తీసుకోవాలని ప్రోత్సహిస్తుంది. స్థిరమైన పద్ధతులు మరియు విధానాల కోసం ప్రజలను ఏకతాటిపైకి తెస్తుంది కాబట్టి ధరిత్రి దినోత్సవం చాలా కీలకం. పర్యావరణ అవగాహన మరియు క్రియాశీలతను ప్రోత్సహించడం ద్వారా, సానుకూల మార్పును ప్రేరేపించడంలో మానవాళికి గ్రహానికి మధ్య లోతైన సంబంధాన్ని పెంపొందించడంలో ధరిత్రి దినోత్సవం కీలక పాత్ర పోషిస్తుంది. మొదటి ధరిత్రి దినోత్సవాన్ని ఏప్రిల్ 22, 1970న జరుపుకున్నారు మరియు ఆధునిక పర్యావరణ ఉద్యమాన్ని ప్రారంభించిన ఘనత దీనికి దక్కింది. 55 సంవత్సరాలుగా, ఎర్త్ డే అనేది కీలకమైన పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను విద్యావంతులను చేయడంలో మరియు సమీకరించడంలో ప్రపంచాన్ని నడిపించింది. మేము గ్రహంయొక్క ఆరోగ్యంకోసం ప్రపంచవ్యాప్త న్యాయవాదులు, మన గాలి, మహాసముద్రాలు, నేల, పర్యావరణ వ్యవస్థలు, వన్యప్రాణులు మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తున్నాము. ఈ సంవత్సరం నినాదం 'మన శక్తి-మన గ్రహం'. ఏప్రిల్ 22, 2025 భూమి దినోత్సవం యొక్క 55వ వార్షికోత్సవాన్ని గుర్తు చేస్తుంది. 192 దేశాలు మరియు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రజలు పాల్గొనే అవకాశం ఉంది, ఇది అన్ని వర్గాల ప్రజలను మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేయడానికి భూమి దినోత్సవం యొక్క దీర్ఘకాల సమావేశ శక్తిని ప్రదర్శిస్తుంది. అట్టడుగు స్థాయి ప్రజల శక్తి ఎల్లప్పుడూ భూమి దినోత్సవం యొక్క గుండె వద్ద ఉంది.





వ్యక్తులు ఒక ఉమ్మడి ఉద్దేశ్యంతో ఐక్యమైనప్పుడు, వారు అత్యంత పాతుకుపోయిన వ్యవస్థలు మరియు పరిశ్రమలను కూడా అధిగమించగలరు కాబట్టి ఇది నమూనా-మార్పు మార్పుకు ఉత్ప్రేరకం. మనం ఈ మైలురాయిని సమీపిస్తున్నప్పుడు, మనం ఒక పరివర్తనాత్మక వాస్తవికతను జరుపుకుంటాము: పునరుత్పాదక సౌర, పవన మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా మొత్తం గ్రహం కోసం శుభ్రమైన, చవకైన మరియు అపరిమిత శక్తిని సృష్టించడానికి మనకు అవసరమైన పరిష్కారాలు మన పరిధిలో ఉన్నాయి. ఈ 2025 ధరిత్రి దినోత్సవం నాడు, అందరికీ ఆరోగ్యకరమైన, స్థిరమైన, సమానమైన మరియు సంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి పునరుత్పాదక శక్తిని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉందాం, ఇప్పుడే పునరుత్పాదక శక్తికి కట్టుబడి ఉందాం. 2030 నాటికి ట్రిపుల్ రెన్యూవబుల్ జనరేషన్ అనేది మన లక్ష్యం. పరిశుభ్రమైన శక్తిని ఎంచుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు పునరుత్పాదక శక్తి మానవతా విప్లవానికి నాంది పలికింది - చరిత్రలో మొదటిసారిగా, అందరికీ దాదాపు అపరిమిత, తక్కువ ఖర్చుతో కూడిన శక్తిని అందించే మార్గం మనకు ఉంది. 3.8 బిలియన్ల ప్రజల తలసరి విద్యుత్ వినియోగం ఆధునిక శక్తి కనిష్ట కు చేరుకోలేదు, అంటే అటువంటి వినియోగం 1,000 కిలోవాట్-గంటలు కంటే తక్కువగా ఉంది - పేదరికాన్ని తగ్గించే పరిమితి. పునరుత్పాదక శక్తి ఈ పరిస్థితిని మార్చగలదు, తద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తుంది. శిలాజ ఇంధనాలను కాల్చడం వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని తగ్గించడం వల్ల ఉబ్బసం, బ్రోన్కైటిస్, గుండెపోటు మరియు స్ట్రోక్‌లతో సహా శ్వాసకోశ , హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా మహిళలు వాయు కాలుష్యం మరియు నీటి కాలుష్యం యొక్క ప్రతికూల ప్రభావాలకు గురవుతారు, ఈ బెదిరింపులు రొమ్ము క్యాన్సర్, అండాశయ వ్యాధులు మరియు తల్లి ఆరోగ్యంతో సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. తగ్గిన గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు వేడిగాలులు, వరదలు , అంటు వ్యాధుల వ్యాప్తి వంటి వాతావరణ మార్పులతో సంబంధం ఉన్న ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయి. కాలుష్యం, వాతావరణ మార్పు, శబ్ద కాలుష్యం మరియు పర్యావరణ విపత్తులతో ముడిపడి ఉన్న ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు. నీటి కాలుష్యాన్ని తగ్గించడం మరియు నీటి నాణ్యతను మెరుగుపరచడం వల్ల నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. కాలుష్య సంబంధిత వ్యాధులతో సంబంధం ఉన్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం వల్ల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై ఒత్తిడి తగ్గుతుంది మరియు వైద్య ఖర్చులు తగ్గుతాయి. పునరుత్పాదక శక్తిని విస్తరించడం వల్ల చాలా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయి. పునరుత్పాదక శక్తికి ఈ లోతైన మరియు వేగంగా మారుతున్న మార్పు కేవలం పర్యావరణ అవసరం మాత్రమే కాదు - ఇది ఒక ఆర్థిక విప్లవం. ఇది పరిశ్రమ, రవాణా మరియు వ్యవసాయం అంతటా ఆవిష్కరణలను నడిపిస్తుంది, మరిన్ని సాంకేతిక పురోగతులను ప్రోత్సహిస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ కొత్త ఉద్యోగాలు మరియు అవకాశాలను సృష్టిస్తుంది. 2022లో విడుదలైన 13వ జాతీయ సౌర ఉద్యోగాల జనాభా లెక్కల ప్రకారం, US అంతటా 263,883 మంది సౌరశక్తి కార్మికులు తయారీ, సంస్థాపన, పంపిణీ మరియు నిర్వహణ కోసం పనిచేస్తున్నారు, ఇది 2021తో పోలిస్తే సౌర ఉద్యోగాలలో 3.5% వృద్ధిని సూచిస్తుంది. పునరుత్పాదక శక్తి ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని సూచిస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా 14 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది. 2023లో, ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం విలువ $1.21 ట్రిలియన్లు మరియు 2024 నుండి 2030 వరకు ఏటా 17.2% పెరుగుతుందని అంచనా వేయబడింది. ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం ద్వారా క్లీన్ ఎనర్జీలో పెట్టుబడులు 2022 మరియు 2030, బిలియన్ల కొద్దీ డబ్బు సేవ్ చేయగలము. ఈ 2025 ధరిత్రీ దినోత్సవం నాడు, మనందరికీ ఆరోగ్యకరమైన, స్థిరమైన, సమానమైన మరియు సంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి పునరుత్పాదక శక్తిని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉందాం. సౌర, పవన, జల విద్యుత్, టైడల్ లేదా జియోథర్మల్ ఏదైనా పునరుత్పాదక ఇంధన వనరులకు వేగవంతమైన పరివర్తనకు మద్దతు ఇవ్వండి మరియు స్వీకరించండి. ఈ సందర్భంగా అందరిచేత పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతానని ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు శ్రీ శ్రీనివాస్, శ్రీమతి రజని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు పాలం శ్రీను, జిల్ మల్లేష్, కొండా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## భర్తకు కరెంట్ షాక్ ఇచ్చి చంపి హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు...

### • కుటుంబ తగాదాలే హత్యకు కారణమని తేల్చిన పోలీసులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కుటుంబ తగదాలతో భర్తపై విరక్తిని పెంచుకున్న భార్య భర్తను హత్య చేసిన ఘటనలో భార్యతోపాటు ఇద్దరూ నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కేపీహెచ్బీ కాలనీలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కాపుగంటి శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లా పాపన్నపేట ప్రాంతానికి చెందిన మృతుడు సాయిలుతో కవితకు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే గత 15 సంవత్సరాల నుండి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని పోలీసులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో భార్యాభర్తలు ఇరువురు అనారోగ్యం కారణంగా వేరువేరుగా ఉంటున్నారు. కాగా తల్లిదండ్రులు వేరువేరుగా ఉన్న పిల్లల విషయంలో ఇద్దరి మధ్య తగాదాలు నెలకొనడంతో ఎలాగైనా భర్తను హతమార్చాలని కవిత పథకం పన్నింది. వారం రోజుల క్రితం సొంత ఊరు నుండి భర్తను హైదరాబాద్కు తీసుకువచ్చి చెల్లెలు జ్యోతి మరిది మల్లేష్ వాళ్ళ ఇంట్లో ఉంచింది. గత ఆదివారం మృతుడు సాయిలు కళ్ళు సేవించడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం మృతుడి భార్య కవిత వారు ఉంటున్న గుడిసెలో కరెంట్ షాక్ ఇచ్చింది. దీంతో మృతుడు సాయిలు కొనవిపిరితో కొట్టుమిట్టాడుతుండగా కవిత గొంతు పిసుకగా ఆమె చెల్లెలు జ్యోతి కాళ్లు పట్టుకుంది. మరిది మల్లేష్ సాయిలు మర్మాంగాలను తీవ్రంగా వత్తడంతో సాయిలు మృతి చెందాడు. సోమవారం ఉదయం 5 గంటలకు ఆటో డ్రైవర్ వాలియ నాయక్ కు ఫోన్ చేసి చెత్త మూటను సంగారెడ్డికి తీసుకోవాలని 3,500 ఇస్తానని ఒప్పందం కుదుర్చుకుంది. సాయిలు మృతదేహాన్ని గుణసంచిలో కట్టి చెల్లెలు జ్యోతి మరిది అశోక్ సహాయంతో ఆటోలో ఎక్కి సంగారెడ్డి సమీపంలోని స్మశాన వాటికకు చేరుకున్నారు. అక్కడ మూట దించే విషయమై ఆటోడ్రైవర్ కి వారికి మధ్య వాగ్వాదం జరిగింది. మూట నుండి దుర్వాసన రావడంతో ఆటో డ్రైవర్ వాలియ నాయక్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో తిరిగి మళ్ళీ మిత్ర హిల్స్ వద్దగల గుడిసెకు చేరుకున్నారు. అక్కడ మూట దించేసిన ఆటో డ్రైవర్ ఉదయం 10 గంటలకు కేపీహెచ్బీ పోలీసులకు సమాచారం అందించినట్లు ఏసిబి శ్రీనివాసరావు తెలియజేశారు. నిందితులు కవిత, జ్యోతి మల్లేష్ను అరెస్టు చేసినట్లు తెలియజేశారు. సకాలంలో సమాచారం ఇచ్చి కేసును సేదించాలా చేసిన ఆటో డ్రైవర్ కు రివార్డు ప్రకటించినట్లు ఏసీపి శ్రీనివాసరావు తెలియజేశారు.

## పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ లోని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, వివేకానంద నగర్, కూకట్పల్లి(పార్ట్) డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో మంగళవారం అరికెపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జిహెచ్ఎంసి, జలమండలి ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో అభివృద్ధి చేపట్టే దిశగా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినదని, అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ఇరు శాఖల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యల పై అధికారులు నిర్లిప్తతను విడాలని సూచించారు. ఇంజనీరింగ్, జలమండలి, అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, రోడ్డు కట్టింగ్ సమయంలో మంచి నీటి పైప్ లైన్ ,డ్రైనేజి పైప్ లైన్ వేసేటప్పుడు తవ్విన రోడ్ల ను వెంటనే మరమత్తులు చేయాలని, భూగర్భ డ్రైనేజీ, రోడ్లు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , మంచి నీటి సరఫరా వ్యవస్థ ను సరిగ్గా నిర్వహించాలని, రోడ్ల పనులలో వేగం పెంచాలని, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఎండకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా చూడలని ,ప్రజలకు మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు ను అందించేలా చూడలని, ఎక్కడ మంచి నీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ,సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించేలా చూడలని, నిరంతరం మంచి నీటి ని అందించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏ ఈ రాజీవ్, ఏఈ నిఖిల్, ఏ ఈ శ్రావణి, ఏ ఈ సాయి ప్రసన్న మరియు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్లోని ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి: ఉద్యమ నేత జి.యన్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు జి. నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఓ సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్‌ను చూడాలని, ఆయన మాట వినాలను ఈ నెల 27 కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే కాం గ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నుంచి రజతోత్సవ సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని జి ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 7వ పౌష్టికాహార పక్షోత్సవం

**తొండూరు ఏప్రిల్ 22:-** మండల పరిధిలో జరుగుతున్న పౌష్టికాహార పక్షోత్సవం 8 నుండి 22 వ తేదీ వరకు నిర్వహించబడినవి ఇందులో భాగంగా 1000 రోజుల సంరక్షణ గురించి సీడీపీఓ శ్రీలత మేడం గారు తొండూరు అంగన్వాడి కేంద్రంలో సమావేశం నిర్వహించడమయినది. గర్భం దాల్చినప్పటినుండి బిడ్డకు 2సంవత్సరాలు పూర్తీ అయ్యే కాలాని 1000 రోజుల సంరక్షణగా పరిగణింప బడుతుంది. గర్భిణి ప్రతిరోజు తినే ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని రక్తహీనత కాకుండా పైన చెప్పిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటినుండి 6 నెలల పాటు పూర్తిగా తల్లిపాలు పట్టాలని, 7వ నెల నుండి తల్లి పాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంనకు ఎం ఇ ఓ భారతి, ఎస్ జి టీ రాధారాణి , సూపెర్వైసర్ రమణమ్మ,అంగన్వాడి కార్యకర్తలు సుజాత, గురుతేజ,గాయత్రి గర్భిణిలు,బాలింతలు, తల్లులు పాల్గొన్నారు .

## అప్పులు బాధ తాళలేక మహిళ ఆత్మహత్య

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 22 :-** ఓబులవారిపల్లి మండలం గాజుల కొత్తపల్లి అరుంధతి వాడ గ్రామానికి చెందిన సూర్య పల్లి అరుణ 30 సంవత్సరాలు అప్పులు బాధ తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె భర్త సూర్య పల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు ఇటీవల అరటి వ్యవసాయ సాగు పంట నష్టం రావడం అలాగే అరిటాకులు వ్యాపారం చేయడం వల్ల అప్పులు చేసి అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక మహతి చేసుకున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వం రైతులను ఆదుకొని ఆర్థిక ఊబిలో నుంచి బయటపడేలా ఆర్థిక సహాయం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు అంతేకాకుండా కష్టం చేసి పిల్లలను పోషించే వారిని ప్రతి దినం వ్యవసాయ కూలీలు చేస్తూ అరటి పంట సాగు చేస్తూ వ్యవసాయ పనులకు వెళ్లి జీవనం సాగించేవారు రని పంటలు నష్టం వాటిల్లు రోజురోజుకు అప్పులు ఎక్కువ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు

## పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

**కడప ఏప్రిల్ 22:-** ప్రపంచ శాంతి మతసామరస్యానికి నిత్యం పోరాడిన పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతమతాలకతీతంగా ప్రేమ, సహనంతో ప్రపంచాన్ని ఒకటిగా మలచేందుకు ఆయన చేసిన కృషి అసాధారణమని ఆమె తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ జీవితమే సార్వత్రిక మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిందని, ఆయన మరణం ద్వారా ప్రపంచం ఒక మహానేతను కోల్పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో క్రైస్తవ సోదర,సోదరీమణులకు, పోప్ అభిమానులకు ఆమె ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ వెంకట చలపతి



**రాయచోటి ఏప్రిల్ 22:** రాయచోటి పట్టణంలో వివిధ కేసుల్లో పాల్గొని రౌడీషీటర్స్ ఓపెన్ అయిన వారిని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ బి వి చలపతి పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు రాబోయే రోజుల్లో ఎవరూ కూడా ఎలాంటి నేరాల్లో పాల్గొనకూడదని,అలా నేరలలో పాల్గొని వారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని రౌడీ షీటర్ లకు కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు. పోలీసుల ఆదేశాలను దిక్కరించి నేరాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీషీటర్ లకు సీఐ హెచ్చరించారు.

## గర్భిణీలకు పౌష్టిక ఆహారం అవసరం



**రాజంపేట ఏప్రిల్ 22 :-** గర్భిణీలు కు పౌష్టికాహారం లోపం లేకుండా చూడాల్సిన అవసరం ఉందని సిడిపిఓ సుజామని తెలిపారు. రాజంపేట మండలం బోయినపల్లి వెలుగు కార్యాలయంలో పౌష్టిక ఆహార వారోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరికీ ప్రత్యేక సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. అంగన్వాడి కార్యకర్తలు అందరూ వారి వారి పరిధిలో ఉన్నటువంటి గర్భిణీ లు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించి పౌష్టిక ఆహారం లోపం లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు తయారు చేసుకుని వచ్చిన పౌష్టిక ఆహార పదార్థాలను ప్రదర్శించారు. చివరగా కొంతమంది గర్భవతులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజు కల్వరి మినిస్ట్రీస్ ఉజ్జీవ మహాసభలు



**కడప ఏప్రిల్ 22:-** స్థానిక సీఎస్ఐ సెంట్రల్ చర్చ్ గౌడ్ మొదటి రోజు కల్వరి మినిస్ట్రీస్ ఉజ్జీవ మహాసభలు బెల్లంపల్లి నుంచి వచ్చిన పాస్టర్ ప్రవీణ్ , సిస్టర్ షారోన్ ఉజ్జీవ మహాసభలను ప్రారంభించారు. ఈ ఉజ్జీవ మహా సభలకు అనేక ప్రాంతాల నుంచి రావడం జరిగింది. ఈ ఉజ్జీవ సభలకు పాస్టర్ ప్రవీణ్ వాక్య సందేశం ఇచ్చి ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సెంట్రల్ చర్చ్ సెక్రెటరీ మనోహర్ బాబు, ట్రెజరర్ డానియల్, రాయలసీమ దయాసిస్ మండల అధ్యక్షుడు యూ సాల్మన్ బాబు, మాజీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయలు అరెస్ట్

**తలుపుల ఏప్రిల్ 22:-** మండల పరిధిలోని కుర్లి గ్రామ శివారులో హెచ్.ఎన్. ఎస్ ఎస్ కాలు సమీపం నందు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై మంగళవారం స్థానిక పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ నరసిం హుడు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి 8 మందిని అదుపులో తీసుకొని 11,700/నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు నమోదు చేశామని ఆయన తెలియజేశారు.



# కూకట్పల్లిలో చెరువులను అభివృద్ధి చేయండి...

**● హైడ్రా కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువుల అభివృద్ధి ధ్యేయంగా కొన్ని చెరువులను అభివృద్ధి చేశామని కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని కోరుతూ మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 చెరువులు రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించినటువంటి కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని తెలియజేశారు. వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భూ యజమానులు కావచ్చు, కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టిడిఆర్ ఇచ్చి అభివృద్ధి



పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజ నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు తీసుకోవాలి తప్ప అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వచ్చే ప్రాంతంలో ఉన్నటువంటి తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించడం జరిగిందని పెండింగ్ లో ఉన్నటువంటి 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

**● జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీప్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప ఏప్రిల్ 22 :-** దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలాని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను




కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమైటీ సభ్యులకు సూచించారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబందిత డివిజన్ల డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతురుణమాఫీ నిధులను విడుదల చేయాలి: మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

**పులివెందుల ఏప్రిల్ 22:-** కడప జిల్లా ,ఆంధ్ర ప్రదేశ్. (గతంలో నుండి వర్తమానంలోనికి)అది 2014 సంవత్సరం దేశ చరిత్రలో మరీ ముఖ్యంగా తెలుగు ప్రజలు రెండు ప్రాంతాలుగా చీలిపోయి( తెలంగాణ ప్రజలకు 2004వ సంవత్సరంలో చేసిన వాగ్దానం ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన తర్వాత) సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సంవత్సరం తెలంగాణ ప్రాంతంలోని కాంగ్రెస్ వాదులు నూతన ఉత్సాహంతో గెలుపు మాది అనే ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తుంటే ఆంధ్రప్రదేశ్లోని పదవులు అనుభవించిన కాంగ్రెస్ నాయకులు ప్రాంతీయ పార్టీలలో అధికారం కోసం చేరగా జాతీయ భావాలు కలిగిన కాంగ్రెస్ వాదులు మాత్రం తీవ్రమైనటువంటి నిరాశ నిస్పృహలు అలుముకొని ప్రజలలో తీవ్రమైనటువంటి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నప్పటికీ పార్టీ మీద అభిమానంతో పోరాటానికి సిద్ధమయ్యాం. కడప జిల్లాలో ఓటమి తప్పదు అని తెలిసినప్పటికిని కాంగ్రెస్ పార్టీ మీద ఉన్నటువంటి అభిమానంతో పోరాటానికి సిద్ధమయ్యాం. మా పరిస్థితి ఇలా ఉంటే మా కాంగ్రెస్ పార్టీ నుంచి వేరుపడి వైసిపిని స్థాపించినటువంటి జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అందరిని తన వైపు తిప్పుకొని ఎక్కడలేని హుషారుతో గెలుపు తనదేనని ధీమాతో కథనరంగంలోకి కాలు పెట్టాడు అదే సమయంలో తెలుగుదేశం పార్టీ అన్ని రకాల స్థానిక, ఉపఎన్నికలలోనూ ఘోరమైనటువంటి ఓటములను చెంది దింపుడు కళ్ళం ఆశలతో చావో రేవో అనే రీతిన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమైనది అటువంటి సమయములో ఆంధ్రప్రదేశ్ ప్రజలలో ఎక్కువ భాగం వైసీపీ నాయకుడు అయినటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని భావిస్తున్నారు ఈ సమయంలో చంద్రబాబు నాయుడు వదిలినటువంటి బ్రహ్మాస్త్రం " రైతు రుణమాఫీ పథకం". ( ఇదే పథకాన్ని అంతకు ఐదు సంవత్సరముల ముందు కాంగ్రెస్ ప్రభుత్వము దేశవ్యాప్తంగా అమలు చేసి రైతన్నలకు ఎంతో ఉపశమనం కలిగించినది )ఈ పథకమును ప్రకటించే సమయంలో ఏ ఒక్క రైతు కూడా బ్యాంకీలలో ఉన్నటువంటి పంట రుణాలను కానీ బంగారు రుణాలను కానీ మరే ఇతర




రకమైనటువంటి రుణాలను కానీ అనగా వ్యవసాయానికి సంబంధించినటువంటి అన్ని రుణాలను మాఫీ చేస్తాను అని బహిరంగ సభలలో పదే పదే చెప్పారు( రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ గతంలో దేశవ్యాప్తంగా ఏ విధంగా రుణమాఫీ అమలుపరిచినదో అలాగే తెలుగుదేశం కూడా చేస్తుందని భావించారు ). అలా చెప్పే సమయానికి 43 లక్షల మంది రైతులకు 83 వేల కోట్ల రూపాయల వ్యవసాయరుణము బ్యాంకీలలో కలిగి ఉన్నారు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ పథకాన్ని నేను అమలు చేయలేను అని పేర్కొన్నారు. సంపూర్ణమైనటువంటి అసంతృప్తి కలిగినటువంటి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైకాపాకు పట్టంకట్టగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు ఆ సమయంలో ఆయన ఎలక్షన్లకు ముందు విడుదల చేసినటువంటి జీవో నెంబర్ 38 ని రద్దు చేస్తూ 25.09.2019 వ నాడు జీవో ఎమ్మెస్ నెంబర్ 99ను జారీ చేసి ,రుణమాఫీ నేను చెయ్యను గాక చెయ్యను నేను చెప్పలేదు నాకు సంబంధం లేదు నేను చెప్పినటువంటి వాగ్దానం రైతు భరోసా కాబట్టి నేను రైతు భరోసాను మాత్రమే ఇస్తాను అని స్పష్టంగా పేర్కొన్నారు ఆ సమయంలో తెలుగుదేశం వారు రుణమాఫీ పథకము క్రింద రైతులందరికీ రుణమాఫీ పత్రాలను మంజూరి చేశాము అని చెప్పి పేర్కొన్నారు దీనిమీద న్యాయస్థానానికి పోతామని కూడా చెప్పారు కానీ వారు ఇచ్చినటువంటి రుణ ఉపశమన అర్హత పత్రానికి ఎటువంటి చట్టబద్ధత లేకుండా ఇచ్చారు కాబట్టి వారు ఏమి చేయలేక మిన్న కుండిపోయారు అలాగే మరలా ఎప్పుడైనా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అప్పుడు తప్పకుండా మిగిలి ఉన్నటువంటి రుణమాఫీ మొత్తాన్ని విడుదల చేస్తామని పదే పదే పేర్కొన్నారు. 2024వ సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వము మరలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీని వారు ఏ వాగ్దానం అయితే ముందు చేసి ఉన్నారో రుణమాఫీ పథకం పైన ఆ వాగ్దానాన్ని ఏమాత్రమే గాని పరిగణలోకి తీసుకోవటం లేదు, మరియు 2014-19 మధ్యలో కీలకముగా వ్యవహరించినటువంటి కుటుంబరావు గారు ప్రస్తుత ప్రభుత్వంలో ఎక్కడా కనిపించటం లేదు దీనికి కారణం ఆయన కనిపిస్తే రుణమాఫీ పథకము ప్రజలకు గుర్తొస్తుందని భావించినట్లున్నారు. ఇది చంద్రబాబు నాయుడు యొక్క వ్యక్తిగత నిబద్ధతను, నైతిక విలువలను ప్రశ్నించే విధంగా ఉంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు దోచి పెట్టే దానికి 2014-19 కాలంలో ప్రజలకు ఏ రకమైన ఉపయోగము లేనటువంటి నీరు చెట్టు కింద చేపట్టినటువంటి కార్యక్రమాలకు 2024-2025 కాలంలో నిధులు మంజూరు చేశారు కానీ, రైతులకు వాగ్దానం చేసినటువంటి రుణమాఫీ పథకాన్ని అట్టకెక్కించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రుణమాఫీ నిధులను 7960 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేసి ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం కలిగేలా చూసుకోవలసినటువంటి నైతికమైనటువంటి బాధ్యత నారా చంద్రబాబు నాయుడు మీద కలదు అని కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు నాయుడు ని, కూటమి ప్రభుత్వాన్ని మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి హెచ్చరించారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

బుధవారం,
23 ఏప్రిల్ 2025



## బీ అలర్ట్.. తెలంగాణలో కాసేపట్లో పిడుగుల వర్షం



**హైదరాబాద్ :**తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ఆవర్తనం సందర్భంగా ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో పిడుగుల వర్షం పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హైదరాబాద్, మెదక్, ఆసిఫాబాద్, రంగారెడ్డి, మల్కాజ్ గిరి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్ నగర్, యాదాద్రి భువనగిరిలో ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది.ఉపరితల ద్రోణి ఈశాన్య మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మీదుగా సముద్రమట్టం నుంచి సగటున 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుంది. ఈ ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణలోని 24 జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొలాల్లో పనిచేసేవాళ్లు వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండొద్దని పేర్కొంది.అయితే మరోవైపు తెలంగాణలో ఆదివారం భానుడు ప్రతాపం చూపించాడు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదిలాబాద్ లో ఏప్రిల్ 20న అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 43.5 డిగ్రీ సెల్సియస్ నమోదైంది. ఇక మెదక్‌లో 23.8 డిగ్రీల సెల్సియస్ డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 2- 3 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఏప్రిల్ 20న ఆదిలాబాద్‌లో 43.5 డిగ్రీలు, నిజామాబాద్ 43.1డిగ్రీలు, భద్రాచలం 39.4 డిగ్రీలు, దుండిగల్ 38.7 డిగ్రీలు, హన్మకొండ 40డిగ్రీలు, ఖమ్మం 40.4డిగ్రీలు, మహబూబ్‌నగర్ 40డిగ్రీలు, రామగుండం 41.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వివరించారు. రానున్న 2 రోజులు పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## వాహనదారులకు బంపర్ న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్




**హైదరాబాద్ :**చాలామంది డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాత మళ్లీ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడానికి ఇబ్బంది పడుతూ ఉంటారు. ఆర్టీఏ కార్యాలయం చుట్టూ తిరగడం, దళారుల చుట్టూ తిరగడం చేస్తూ ఉంటారు .అయితే ఇప్పుడు ఆ బాధ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోవడానికి ఒక మంచి వెసులుబాటు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం.మొబైల్ నుండే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ దరఖాస్తుఇకపై ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి అనుకుంటే ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్ లోని రవాణా శాఖ వెబ్సైట్లోకి వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఈ సౌకర్యంతో వాహనదారులకు కాస్త రిలీఫ్ దొరుకుతుంది. ఇక వెబ్ సైట్ లో ఆన్లైన్లో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి అంటే..రవాణా శాఖ వెబ్సైట్లోకి వెళ్లి అందులోని లైసెన్స్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ ను ఎంచుకుంటే ఇంకొక పేజ్ ఓపెన్ అవుతుంది. ఆ పేజీలో కింద ఉన్న రెన్యువల్ ఆఫ్ డ్రైవింగ్ లైసెన్స్ పై క్లిక్ చేస్తే ఆ తర్వాత క్లిక్ హియర్ టు బుక్ థిస్ స్లాట్ అన్న ఆప్షన్ కనిపిస్తుంది.స్లాట్ బుక్ చేసుకోవటానికి ప్రాసెస్ ఇలాఆప్షన్ ను ఎంచుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం మనం స్లాట్ బుక్ చేసుకోవటానికి ప్రాసెస్ స్టార్ట్ అవుతుంది. ఇక అదే పేజీలో కింద వచ్చిన బాక్స్ లో మనం డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ ను, ఆ లైసెన్స్ ను ఎక్కడ తీసుకున్నాం, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ వంటి వివరాలను నింపి తరువాత రిక్వెస్ట్ ఓటిపి పైన క్లిక్ చేస్తే, మీ మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది.

## ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్ పూర్తి లభించని ఆరుగురు కార్మికుల ఆచూకీ



**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటన జరిగి 58 రోజులైంది. గత 58 రోజులుగా సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ప్రమాదం జరిగిన రోజు టన్నెల్ లోపల ఎనిమిది మంది చిక్కుకోగా, రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన బృందాలు రెండు మృతదేహాలను వెలికి తీయగలిగాయి. మిగతా ఆరుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ నిరంతరంగా కొనసాగింది.షిర్ జోన్లో తవ్వకాలు అసాధ్యం58 రోజులపాటు తవ్వకాలు జరిపినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారింది. 58 రోజుల పాటు సాగిన రెస్క్యూ ఆపరేషన్ లో ఆరుగురు కార్మికుల ఆచూకీ లభించలేదు. దీంతో రెస్క్యూ బృందాలు షిర్ జోన్లో తవ్వకాలు అసాధ్యమని చెబుతున్నాయి. దీనిపై టెక్నికల్ కమిటీ తర్వాత తుది నిర్ణయం తీసుకోనుంది. నోగో జోన్లో తవ్వకాలు తెలిపితే మృతదేహాలు దొరికే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎనిమిది రోజులుగా సుదీర్ఘంగా జరిగిన రెస్క్యూ ఆపరేషన్ లో కేవలం రెండు మృతదేహాలను వెలికి తీయగలిగారు. మార్చి 9వ తేదీన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని కనుగొన్నారు. ఇక మార్చి 22వ తేదీన ప్రాజెక్టు ఇంజనీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తీసుకు రాగలిగారు.

## రూ 105కే ఆ బ్రాండ్ మద్యం, ఎక్సైజ్ కొత్త ప్రతిపాదన



**హైదరాబాద్ :**మద్యం అమ్మకాల విషయంలో ఎక్సైజ్ శాఖ కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. గత ఆర్థిక సంవ త్సరంలో రికార్డు స్థాయిలో లిక్కర్ ఆదాయం వచ్చింది. అంత కంటే ఎక్కువగా ప్రస్తుత ఆర్థిక సంవ త్సరంలో ఆదాయం దక్కిం చుకునేందుకు పలు మార్గాలు అన్వేషిస్తోంది. మందుబాబులను ఆకట్టు కునే లా.. ధరలను తగ్గించే ఫార్ములా సిద్ధం చేసింది. అందులో భాగంగా బ్రాండెడ్ మద్యం మార్కెట్ లోకి తీసుకొస్తూనే.. కొత్త తరహా అమ్మకాలకు కసరత్తు చేస్తోంది. తాజా ప్రతిపాదనల మేరకు క్వార్టర్ మద్యం ధర పైన చేసిన ప్రతిపాదనకు ఆమోదం దక్కాల్సి ఉంది.కొత్త మార్గాల్లో అమ్మకాలుమందుబాబులకు మందు మరింత సులభంగా అందనుంది. తక్కువ ధరలకే మద్యం అందు బాటు లోకి తెచ్చేలా రంగం సిద్ధమైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అంచనాలకు మించి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఖజనాను నింపుతున్నాయి.

## తెలంగాణ ఇంటర్, టెన్త్ ఫలితాల విడుదల వేళ బిగ్ అప్డేట్



**హైదరాబాద్ :**ఇంటర్, పదో తరగతి పరీక్షా ఫలితాల వెల్లడికి సర్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ ఫలితాల తేదీలను ప్రకటించింది. ఈ సారి ఇంటర్ ఫలితాలను విద్యార్థులు త్వరగా తెలుసుకు నేందుకు కొత్త విధానం అమల్లోకి తెస్తోంది. అటు పదో తరగతి మూల్యాంకనం తో పాటుగా తుది ప్రక్రియ పూర్తయింది. గ్రేడింగ్ విధానం పైన ఈ రోజున ప్రభుత్వం నుంచి అధికారు లకు తుది నిర్ణయం వెల్లడి కానుంది. దీంతో, పదో తరగతి ఫలితాల ప్రకటన పైన దాదాపు నిర్ణయా నికి వచ్చారు. ఇదే సమయంలో ఫలితాల వెల్లడికి తుది ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయంతెలంగాణలో ఇంటర్ ఫలితాలను రేపు (మంగళవారం) ప్రకటించనున్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల 2024-25 ఫలితాల వెల్లడికి ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# జగన్ రాజ గురువుకు భారీ షాక్



**అమరావతి:**వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఆయన హవా ఒక్క రేంజిలో ఉండేది. ఆయన ఏకంగా నాటి సీఎం వైఎస్ జగన్ కి ఆధ్యాత్మిక గురువుగా వాసికెక్కారు. ఆయనే విశాఖ శ్రీ శారదా పీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర మహా స్వామి. ఆయన అంటే జగన్ కి ఎంతో గురి. అంతే కాదు ఏకంగా వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలంతా ఆయనకు భక్తులుగా ఉండేవారు.ఇక స్వామి ఏమి చెబితే అదే వేదవాక్కుగా వైసీపీ రాజ్యంలో నడచింది. విశాఖను రాజధానిగా చేసుకోమని తూర్పు నుంచి పాలిస్తే మంచి ఫలితాలు వస్తాయని జగన్ కి చెప్పింది కూడా స్వామీజీయే అని అప్పట్లో ప్రచారం కూడా పెద్ద ఎత్తున సాగింది. ఆ మాట మేరకే మూడు రాజధానులు అన్న నినాదాన్ని జగన్ అందుకున్నారని కూడా అంటారు.ఇవన్నీ పక్కన పెడితే స్వామీజీ వైసీపీ హయాంలో పీఠాలను అభివృద్ధి చేసే క్రమంలో భీమిలీలో ప్రభుత్వం విలువైన భూములను కట్టబెట్టింది. అలాగే తిరుమలలో కూడా పీఠం తరఫున భవన నిర్మాణానికి కూడా అనుమతులు మంజూరు అయిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక భీమిలీ భూములకు అనుమతులు రద్దు చేసింది.తిరుమలలో పీఠం తరఫున నిర్మించిన భవనం అక్రమ నిర్మాణం అని తిరుమల తిరుపతి దేవస్థానం అంటోంది. దీంతో పాటుగా ప్రపంచ ఆరాధ్యనీయ మైన ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శరవేగంగా చర్యలు తీసుకుం టోంది.ఈ క్రమంలో తాజాగా తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులలోని సారాంశం ప్రకారం చూస్తే కనుక పదిహేను రోజులలో తిరుమలలోని శారదాపీఠం మఠం ఖాళీ చేసి భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు.ఇక చూస్తే కనుక గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు టీటీడీ అధికారులు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఆ సదరు నివేదిక ఆధారంగా చేసుకుని శారదాపీఠం భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది.ఇదిలా ఉంటే ఇంతకు ముందే ఈ పీఠం భవనం విషయంలో టీటీడీ ఒకసారి పీఠానికి షోకాజ్ నోటీసులను జారీ చేసింది. అయితే ఈ నోటీసుల మీద శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఇపుడు మరోసారి నోటీసులు పీఠానికి వెళ్ళాయి. మరి పీఠం నిర్వాహకులు ఏమి చేస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది.

# మొక్కలకు మాటలొస్తే ఎలా ఉంటుంది

### డబ్లిన్ శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ



**హైదరాబాద్ :**ఒకప్పుడు మొక్కలకు ప్రాణం లేదని అంతా అనుకునేవాళ్లు. కానీ దాదాపు వందేళ్ల క్రితం, జగదీశ్ చంద్రబోస్ అనే గొప్ప శాస్త్రవేత్త మొక్కలకు ప్రాణం ఉందని నిరూపించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. అవి సూర్యకాంతిని ఆహారంగా తీసుకు ంటాయని, గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని మనకు ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. అంతేకాకుండా మొక్కలు కూడా హానికరమైన రసాయనాలకు ప్రతిస్పం దిస్తాయని, వాటిలోనూ ఒక రకమైన నాడీ వ్యవస్థ ఉంటుందని వారి పరిశోధనల్లో తేలింది.ఆ తర్వాత మరికొందరు శాస్త్రవేత్తలు ఓ అడుగు ముందుకేసి మొక్కలు తమలో తాము మాట్లాడుకుంటాయని, భావాలను కూడా పంచుకుంటాయని కనుగొన్నారు. అంటే ఇక మొక్కలు కూడా మనుషుల్లాగా మాటలు చెబుతాయా? అని ఆశ్చర్యపోయిన వారికి సమాధానం ఇస్తూ, డబ్లిన్‌లోని శాస్త్రవేత్తలు నిజంగానే ఒక "మాట్లాడే చెట్టు"ను క్రియేట్ చేశారు. ట్రినిటీ కాలేజీలో రూపొందించిన ఈ వినూత్న ప్రాజెక్ట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.మనలో ఉన్న చాలా మందికి ఓ తీరని కోరిక ఉంటుంది. చెట్లు, మొక్కలు మనతో మాట్లాడితే ఎంత బాగుంటుందో అని! అవి మనకు ఏం చెబుతాయో తెలుసుకోవాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటాం. మన ఈ ఉత్సాహాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు ట్రినిటీ కాలేజీ ప్రాంగణంలోని ఒక చెట్టుతో మనం నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించారు. దీని కోసం వారు లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించారు.డ్రోగా5 టెక్నాలజీ సంస్థ, బ్రిటన్‌లోని ఏజెన్సీ ఫర్ నేచర్ కలిసి ట్రినిటీ కాలేజీలోని 20ఏళ్ల వయస్సున్న ఒక లండన్ ప్లేన్ చెట్టుకు ఒక "గొంతు"ను అందించాయి. శాస్త్రవేత్తలు ఏఐ, ఆధునిక సెన్సార్లను ఆ చెట్టుకు అనుసంధానించారు. ఈ సెన్సార్లు చెట్టు మొదలు వద్ద ఉన్న నేలలోని తేమ, పరిసర ఉష్ణోగ్రత, సూర్యకాంతి తీవ్రత, గాలి నాణ్యత వంటి కీలకమైన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తాయి. ఈ సమాచారాన్ని ఒక ప్రత్యేకమైన ఆర్టిఫీషి యల్ భాషా నమూనాకు పంపిస్తాయి. ఆ నమూనా చెట్టు అనుభూతిని విశ్లేషించి, దానిని మానవులు అర్థం చేసుకునే మాటల రూపంలో వినిపిస్తుంది.ఒకవేళ చెట్టుకు నీరు అవసరమైతే దాని వేళ్లు దాహంతో బాధపడుతుంటే "నీళ్లు... నీళ్లు... కాస్త నీళ్లు పోయండి!" అని అడగవచ్చు! లేదా అది పోషకాలు కోల్పోయి ఆకలితో ఉంటే, "దయచేసి ఎవరైనా కొంచెం ఎరువు వేయండి!" అని అడగవచ్చు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, చెట్లకు భవిష్యతును కూడా ఊహించే శక్తి ఉంటుందని కొందరు శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఈ టెక్నాలజీ సహాయంతో అడవుల్లో సంభవించే కార్చిచ్చు వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించి మనకు హెచ్చరించే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జులై నుంచి పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు




**హైదరాబాద్ :**మన భారతీయ రైల్వే కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. బొగ్గు, డీజిల్, విద్యుత్ ఆధారంగా నడిచే రైళ్ల స్థానంలో కొత్తగా హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెడుతోంది. ప్రస్తుతానికి హెరిటేజ్, టూరిజం ప్లేసులకు మాత్రమే ఈ రైళ్లను నడపాలని భావిస్తున్నా, దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. హైడ్రోజన్ ను నీటితో కలిపి శక్తిగా మార్చడం ద్వారా ఈ రైళ్లు పట్టాలపై పరుగులు తీయనున్నాయి. దాదాపు 110 నుంచి 140 కి.మీ. వేగంతో ప్రయాణించే హైడ్రోజన్ రైలు మొదట హరియాణాలోని జీంద్-సోనిపత్ రూట్లో నడపనున్నారు. ఇందుకోసం జులైలో ముహూర్తం ఫిక్స్ చేశారు.దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ప్రస్తుతం చెన్నై కోచ్ ఫ్యాక్టరీ తయారువుతోంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ రైలును జులై నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి తేనున్నారు. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ఇన్నోవేషన్ కింద హైడ్రోజన్ శక్తితో నడిచే 35 రైళ్లను ప్రభుత్వం తయారు చేయిస్తోంది. ప్రతి రైలు కు దాదాపు రూ.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాల కోసం అదనంగా రూ.70 కోట్లు వెచ్చిస్తున్నారు. హెరిటేజ్, హిల్ స్టేషన్లలో ఈ రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.చెన్నైలోని సెంట్రల్ కోచ్ ఫ్యాక్టరీలో హైడ్రోజన్ ట్రైన్ ను తయారు చేస్తున్నారు. మరోవైపు ట్రైన్ తిరిగే రూట్లో హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. చెన్నై నుంచి జీంద్ కు ట్రైన్ తెచ్చిన తర్వాత ముందుగా ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే జీంద్-సోనిపత్ మధ్య ప్రయాణం సజావుగా సాగుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న హైడ్రోజన్ ప్లాంటు పూర్తయ్యేందుకు మరో రెండు నెలల సమయం పట్టవచ్చని అంటున్నారు.జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడపాలని ప్రతిపాదిస్తున్న హైడ్రోజను రైలుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. జీంద్ లోని వాషింగ్ లైను ను ప్రస్తుతం 17 కోచుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నారు. దీన్ని23 కోచ్ లకు విస్తరించాలని రైల్వే అధికారులు ప్రతిపాదిస్తున్నారు. అదేవి ధంగా కొత్త రైల్వే జంక్షన్ పనులను ఆగస్టు-సెప్టెంబరు కల్లా పూర్తిచేస్తామని అంటున్నారు. హైడ్రోజన్ రైలు నడిచేందుకు సుమారు 40 వేల లీటర్ల నీటిని ఉపయోగించుకోనుంది. ఒకసారి ట్యాంకు నింపితే వెయ్యి కిలోమీటర్ల వరకు ప్రయా ణిస్తుందని అధికారులు చెబుతున్నారు.

## బిచ్చగాళ్ల ఫ్యాక్టరీగా పాకిస్తాన్ ప్రపంచానికి సప్లై చేస్తూ అడ్డంగా బుక్కైంది



**పాకిస్తాన్ :**మరోసారి పాకిస్తాన్ తన పరువు పోగొట్టుకుంది. ఈ సారి పరువు తీసింది మాత్రం ఎవరో కాదు.. సాక్షాత్తూ ఆ దేశ పౌరులే. పాక్ ప్రభుత్వం అప్పుడప్పుడు ఐఎంఎఫ్, అరబ్ దేశాల తలుపు తడుతూ ఆర్థిక సాయం చేయాలంటూ ప్రాధేయ పడుతూ ఉంటుంది. ప్రభుత్వమే కాదు, పాకిస్తాన్ ప్రజలు కూడా విదేశాల్లో అడుక్కోవడాన్నిఒక లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారు. తాజాగా పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా మొహమ్మద్ ఆసిఫ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. సౌదీ అరేబియా 4700మందికి పైగా పాకిస్తాన్ బిచ్చగాళ్లను అరెస్ట్ చేసి తమ దేశానికి తిప్పి పంపింది.ఈ పాకిస్తానీయులు వేరు వేరు వీసా పర్మిట్ల మీద సౌదీ అరేబియాకు వెళ్లారు. కానీ అక్కడ పని చేసేందుకు బదులుగా అడుక్కోవడం మొదలు పెట్టారు. రోజు రోజుకు పెరుగుతున్న ఈ బిచ్చగాళ్ల సంఖ్యతో సౌదీ పోలీసులు అప్రమత్తం అయ్యారు. వారు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో దాదాపు 5 వేల మంది బిచ్చగాళ్లు పట్టుబడ్డారు.పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖ వార్తాపత్రిక డాన్ కథనం ప్రకారం.. మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్‌లో దాదాపు రెండు కోట్ల మందికి పైగా బిచ్చగాళ్లు ఉన్నారని, వీరు ప్రతేడాది 42 బిలియన్ రూపాయలను బిక్ష రూపంలో సంపాదిస్తున్నారని తెలిపారు. అయితే విదేశాల్లో పాకిస్తాన్ బిచ్చగాళ్ల సంఖ్య నిత్యం పెరుగుతుండడం దేశ ప్రతిష్టను దిగజారుస్తోంది.మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపాడు. 2035 నాటికి పాకిస్తాన్‌ను 100 బిలియన్ డాలర్ల ఎగుమతుల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. ఇతర దేశాల్లో అడుక్కుంటున్న తమ దేశ పౌరులు పాకిస్తాన్ ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారారు. ప్రపంచ స్థాయిలో పాకిస్తాన్ ప్రతిష్ఠ దిగజారుతోంది. దీనిని తగ్గించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విదేశాల్లో బిచ్చగాళ్లుగా మారిన వేలాది మంది పాస్ పోర్టులను రద్దు చేసింది.మరీ ముఖ్యంగా అరబ్ దేశాల్లో పట్టుబడిన చాలా మం ది బిచ్చగాళ్లు పాకిస్తాన్ మూలానికి చెందిన వారు. దీని ఫలి తంగా సౌదీ అరేబియా దేశాలు బిచ్చగాళ్ల రాకను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని పాక్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి.

# జారండ్ ఎన్ కౌంటర్ రూ.కోటి రివార్డు ఉన్న మావోయిస్టు



**ఛత్తీస్ గఢ్ :** వ్యతిరేకంగా కొంతకాలంగా ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యంలో గర్జిస్తున్న భద్రతా దళాల తుపాకులు.. ఇప్పుడు జారండ్ లో పేలాయి. కొన్ని నెలలుగా వందల మంది మావోయిస్టులను ఎన్ కౌంటర్ లలో హతమార్చిన భద్రతా దళాలు ఇప్పుడు మరో భారీ ఎన్ కౌంటర్ కు దిగాయి. అయితే, ఈసారి ఛత్తీస్ గఢ్ కాదు.. జారండ్ లో.ఉమ్మడి బిహార్ ఉండగా.. అడవులతో కూడిన జారండ్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికంగా ఉండేవి.. అయితే, క్రమంగా మావోయిస్టు కార్యకలాపాల కేంద్రం ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యానికి మారింది. ఇటీవలి ఎన్ కౌంటర్లన్నీ అక్కడే జరిగాయి.సోమవారం జారండ్ లోని బొకారో జిల్లా లాల్ పానియా ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఇప్పటికే ఎనిమిది మంది చనిపోయినట్లు చెబుతున్నా, ఈ సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. ఇక ఎన్ కౌంటర్ మరణాల్లో ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్, పుచన, నాగ మాంఝీ, కరన్, లెతర పేర్లున్న మావోయిస్టు చనిపోయాడు. ఇతడిపై రూ.కోటి రివార్డును గతంలో ప్రకటించింది జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ). ఇతడితో పాటు చనిపోయిన 8 మందిలో అరవింద్, రామ్ మాంఝీలపైనే రూ.10 లక్షల రివార్డు ఉండడం గమనార్హం.ఇక ప్రయాగ్ మాంఝీ.. మావోయిస్టు పార్టీలో అత్యున్నత నిర్ణాయక మండలి అయిన కేంద్ర కమిటీలో సభ్యుడు. ప్రశాంత్ హిల్స్ ఇతడి అడ్డా. ఉమ్మడి బిహార్, ఛత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో 100 దాడులు చేశాడని చెబుతారు. గిరిధి అనే జిల్లాలోనే 50 కేసులు, ఇతడిపై రూ.కోటి రివార్డ్ ఉండడం గమనార్హం.ధనాబాద్ జిల్లా దల్ బుదలో పుట్టిన మాంఝీ.. జారండ్ లో అత్యధిక రివార్డు ఉన్న రెండో మావోయిస్టు. మాంఝీ కాకుండా మరో నలుగురి పైనే రూ.కోటి రివార్డులు ఉండడం గమనార్హం.కేంద్ర కమిటీ సభ్యుడు, కీలక నాయకుడైన మాంఝీ కదలికలపై కొన్నాళ్లుగా నిశితంగా ఫోకస్ పెట్టాయి భద్రతా దళాలు. అతడు పరస్నాథ్ అనే ప్రాంతంలోకి వచ్చినట్లు తెలియగానే.. అప్రమత్తం అయ్యాయి. తాజాగా సీఆర్‌పీఎఫ్, జార?ండ్ పోలీసులు కూంబింగ్ చేపట్టారు. లుగు హిల్స్ వద్ద మావోయిస్టులు ఎదురుపడటంతో ఎన్ కౌంటర్ మొదలైంది. కాగా, ప్రయాగ్ మాంఝీ భార్య జయా నిరుడు పోలీసులకు దొరికిపోయారు.

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఐటీ అభివృద్ధిపై వైసీపీకి ఎందుకంత అక్కసు




**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగం పురోగమిస్తుండటంపై వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాకో పార్టీ కార్యాలయం నిర్మించుకున్న వైసీపీ నేతలకు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే పరిశ్రమలకు భూములు కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఐటీ రంగాన్ని దెబ్బతీసి, పరిశ్రమలను తరిమికొట్టిన విధానాలనే వైసీపీ నేతలు ఇంకా అనుసరిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం పూర్తిగా దెబ్బతిందని, అవినీతి, వేధింపుల కారణంగా పారిశ్రామికవేత్తలు భయాందోళనలకు గురయ్యారని, అనేక కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని గతంలో ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శించాయి. కొత్త పెట్టుబడులు ఆగిపోయాయని, ఉద్యోగ కల్పన కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిపై, ముఖ్యంగా పరిశ్రమలు, ఐటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించింది. పెట్టుబడులను తిరిగి ఆకర్షించేందుకు, ఐటీ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు వివిధ ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రకటిస్తోంది. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, భూ కేటాయింపులను వేగవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే వైసీపీ నేతల వైఖరి విమర్శలకు దారితీస్తోంది. తాము ఐదేళ్లలో సాధించలేని సంస్థలను, పెట్టుబడులను కేవలం పది నెలల స్వల్ప వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం తీసుకురావడం చూసి వారు ఓర్వలేకపోతున్నారని అంటున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే వారికి కడుపు మండిపోతోందని, అందుకే ఐటీ, పరిశ్రమలకు భూముల కేటాయింపులపై నిత్యం విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిలో పలచన అవుతున్నారని మండిపడుతున్నారు. విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో భాగంగా టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలకు, అలాగే కాపులఉప్పాడలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఎకరానికి రూ. 50 లక్షల చొప్పున 56.36 ఎకరాలు, మధురవాడలోని హిల్ నెం.3లో ఐటీ క్యాంపస్ కోసం ఎకరానికి రూ. 1 కోటి చొప్పున 3.5 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ప్రాజెక్టుల పూర్తికి, తద్వారా ఉద్యోగాల కల్పనకు రెండేళ్ల గడువు కూడా విధించింది. రాష్ట్ర యువత భవిష్యత్తుకు అత్యంత కీలకమైన ఈ భూ కేటాయింపులపై కూడా వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని, దీని వెనుక వారి ఈర్ష్య, ద్వేషం తప్ప వేరే కారణం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు పెట్టుబడులు వద్దు? కంపెనీలు వద్దు? ఉద్యోగాలు వద్దు?! రాష్ట్రం అసలు బాగుపడొద్దు?! ఇదేనా వైసీపీ నేతలు కోరుకునేది!? అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అసెంబ్లీలో కేవలం 11 సీట్లకే పరిమితమై, ప్రజల మద్దతు కోల్పోయినప్పటికీ తమ వైఖరిని మార్చుకోకుండా, సోషల్ మీడియా వేదికగా విష ప్రచారం చేస్తున్నారని, వారి తీరు రాష్ట్ర భవిష్యత్తుకు ఏ మాత్రం దోహదపడేలా లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లాకో పార్టీ ప్యాలెస్‌లు నిర్మించుకున్నవారికి, పరిశ్రమలకు భూములు కేటాయించడంపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మూడో ఆడపిల్ల పుడితే రూ.50 వేలు..

### చంద్రబాబు పుట్టిన రోజు నుంచి ప్రారంభం



**విజయనగరం:**విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో జనాభా సమస్య తలెత్తకుండా ప్రజలు ఇప్పటి నుంచి అప్రమత్తంగా ఉండాలని, మూడో బిడ్డను కనేందుకు యువ జంటలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపినిస్తున్న విషయం తెలిసిందే. తమ అధినేత పిలుపుతో స్పందించి మూడో బిడ్డకు జన్మనిచ్చే జంటలకు రూ.50 వేల ప్రోత్సాహం అందిస్తానని, ఇందు కోసం తన ఎంపీ వేతనం నుంచి డబ్బు వెచ్చిస్తానని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రకటించారు. ఇప్పుడు అన్నమాట నిలబెట్టుకుంటూ నాలుగు జంటలకు ఆర్థిక సాయం చేశారు. అధినేత మెప్పు కోసం నేతలు ఎవేవో చెబుతుంటారు. కానీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు మాత్రం అన్న మాట ప్రకారం మూడో బిడ్డగా ఆడపిల్లకు జన్మనిచ్చిన జంటలకు రూ.50 వేల చొప్పున పంపిణీ చేశారు. తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం దేశంలో జనాభా తగ్గిపోతోంది. జనాభా పరంగా ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉన్నా, వచ్చే రెండు మూడు దశాబ్దాల్లో దేశ జనాభాలో యువత, వృద్ధుల జనాభా నిష్పత్తిలో భారీ వ్యత్యాసం ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారు. ప్రస్తుతం జననాలు తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో వృద్ధుల జనాభా పెరిగిపోయే అవకాశం ఉందని, ఇది ఆర్థికాభివృద్ధికి పెను ముప్పుగా చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం జపాన్, జర్మనీ, చైనా వంటి దేశాల వృద్ధుల జనాభా పెరిగిపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటి నుంచే మేల్కొవాలని పిలుపునిస్తున్నారు. ఇందుకోసం స్థానిక సంస్థల్లో పోటీకి అడ్డుగా ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేశారు. అంతేకాకుండా మూడో బిడ్డ ప్రసవానికి అనువుగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేశారు. ఒక్కరు చాలు ఇద్దరు వద్దు అనుకుంటున్న యువ జంటలు మూడో బిడ్డకు జన్మనిచ్చేలా ప్రోత్సహించాలని, ఈ విషయంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. సీఎం చంద్రబాబు పిలుపుతో స్ఫూర్తి పొందిన ఎంపీ అప్పలనాయుడు తన నియోజకవర్గంలో మూడో బిడ్డ కన్నవారికి ప్రోత్సాహకాలు అందిస్తానని గతంలో ప్రకటించారు. ఆడపిల్లను కన్నవారికి రూ.50 వేల నగదు, మగ పిల్లాడు జన్మనిస్తే ఆవు దూడ అందిస్తానని చెప్పారు. ఇప్పుడు చెప్పినట్లే చంద్రబాబు పుట్టిన రోజు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

# మిథున్ రెడ్డి సాయిరెడ్డి లిక్కర్ కేసులో ఇద్దరికీ లింకు ఉందా



**అమరావతి:**ఏపీ మద్యం స్కాంలో దర్యాప్తు వేగం పుంజుకుంది. ఇప్పటికే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిని ఓ సారి విచారించిన విషయం తెలిసిందే. విచారణలో వారు చెప్పిన విషయాలను క్రోడీకరిస్తున్న సిట్ అధికారులు వారిని మరోసారి విచారణకు పిలవొచ్చని అంటున్నారు. అయితే ఈ కేసులో ఎవరు సాక్షి, ఎవరు నిందితులు అన్నదానిపై పోలీసులు పెదవి విప్పడం లేదు. విచారణకు హాజరైన వారితోపాటు విచారణకు రాకుండా తప్పించుకుంటున్న వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని ప్రస్తుతానికి సాక్షిగానే పరిగణిస్తున్నారు. అయితే తనను సాక్షిగా పిలిచి అరెస్టు చేస్తారని రాజ్ కసిరెడ్డి భయపడుతుండటంతో సిట్ వ్యూహం ఆసక్తి రేపుతోంది.

లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గతంలో ప్రకటించారు. తనకే పాపం తెలియదని, విజయసాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాజ్ కసిరెడ్డి చెబుతున్నారు. అయితే ఈ స్కాంకు సంబంధించి ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించడమే చర్చనీయాంశమవుతోంది. ఈ ఇద్దరికీ స్కాంతో సంబంధం ఉందని సిట్ ఆరోపిస్తోంది. అయితే ఎంపీలుగా ఉన్న తమకు రాష్ట్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన బాధ్యత లేదని ఆ ఇద్దరూ వాదిస్తున్నారు. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొంతవరకు సిట్ కు సహకరిస్తున్నా కీలక విషయాలపై ఆయన గోప్యత పాటిస్తున్నారని, ఎవరినో రక్షించాలని చూస్తున్నారని సిట్ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాజకీయ కక్షతోనే తనను వేధిస్తున్నారని ఎంపీ మిథున్ రెడ్డి చెబుతున్నారు. అయితే మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ఇద్దరికీ స్కాంతో సంబంధం ఉందని టీడీపీ ఆరోపిస్తోంది. మద్యం సరఫరా కంపెనీలతో సంప్రదింపులు, కమీషన్ చెల్లించిన వారికే ఆర్డర్లు ఇచ్చే విషయాన్ని సాయిరెడ్డి, మిథున్ రెడ్డి కలిసి పర్యవేక్షించేవారని టీడీపీ చెబుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అతిపెద్ద డిస్టలరీగా చెప్పే నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీసును మిథున్ రెడ్డి తన గుప్పెట్లో తెచ్చుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. 2019 అక్టోబరు నుంచి 2021 నవంబరు మధ్య 25 నెలల్లో ఏకంగా రూ.1800 కోట్ల విలువైన కోటి 16 లక్షల మద్యం కేసులను ఎస్పీవై ఆగ్రోలో తయారు చేసి సరఫరా చేశారని సిట్ ఆధారాలు సేకరించింది. గత ప్రభుత్వంలో ఈ ఒక్క కంపెనీకే రూ.6 వేల కోట్ల మేర లబ్ధి జరిగిందనేది సిట్ ఆరోపణ. ఈ కంపెనీకి మిథున్ రెడ్డికి నేరుగా సంబంధాలు ఉన్నాయని సిట్ వర్గాలు చెబుతుండటమే రాజకీయంగా చర్చనీయాం శమవు తోంది. మద్యం తయారు చేసేది.. ఏపీఎస్బీసీఎల్ తో కొనుగోలు చేయించేది రెండు మిథున్ రెడ్డి ఆరోపణలు ఉన్నా యంటున్నారు. అదేవిధంగా విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి సన్నిహితులతో ఓ బినామీ మద్యం సరఫరా కంపెనీ పెట్టించి భారీగా లబ్ధిపొందారని విజయసాయిరెడ్డిపై ఆరో పణలు చేస్తున్నారు. అదేవిధంగా రూ.100 కోట్లు అప్పు ఇప్పిం చానని విజయసాయిరెడ్డి చెప్పిన ఆదాన్ డిస్టలరీస్ 2019 డిసెంబరు 2న ఏర్పాటైంది. ఈ సంస్థకు సొంతంగా ఒక్క తయారీ యూనిట్ లేకపోయినా, రేకెత్తిస్తోంది.

# ఏఐ దెబ్బకు ఉద్యోగాలు ఖతం శాలరీ వ్యవస్థ ఇక కనుమరుగేనా



**హైదరాబాద్** :భారతదేశంలో కొన్నేళ్లుగా మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక వెన్నుదన్నుగా ఉన్న శాలరీ వ్యవస్థ క్రమంగా కనుమ రుగవుతోందనే భయంకరమైన వాస్తవాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త సౌరభ్ ముఖర్జియా ఇటీవల వెల్లడించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ.. "భారత్ ఇప్పుడు ఒక నూతన ఆర్థిక శకంలోకి అడుగుపెట్టబోతుంది. రాబోయే రోజుల్లో ఉద్యోగులు కేవలం జీతం కోసం కాకుండా వారికి లభించే ఇతర ప్రయోజనాల మేరకు మాత్రమే పని చేసే పరిస్థితి రావొచ్చు. కేవలం డిగ్రీలు, చదువు ఒక్కటే భవిష్యత్ కు భరోసా ఇవ్వలేవు. వందల మంది కలిసి చేసే పని ఇప్పుడు ఏఐ క్షణాల్లో పూర్తి చేస్తుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగ భద్రత అనేది ప్రశ్నార్థకంగా మారిపోతుంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సౌరభ్ ముఖర్జియా అభిప్రాయం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అసలు శాలరీ వ్యవస్థ అంతరించిపోవడానికి గల కారణాలేంటి.. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. టెక్నాలజీ రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. ఇది మానవుల కంటే వేగంగా, అన్ని పనులను కచ్చితత్వంతో చేయగలదు. దీని వల్ల డేటా ఎంట్రీ, కస్టమర్ సపోర్ట్, అకౌంటింగ్ వంటి అనేక రంగాల్లో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. కంపెనీలు కూడా ఖర్చులను తగ్గించుకునేందుకు మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి. గిగ్ ఎకానమీ పెరుగుదల: గిగ్ ఎకానమీలో ఉద్యోగులు ఓ నిర్దిష్ట ప్రాజెక్ట్ కోసం స్వతంత్ర్యంగా పని చేస్తారు. వారికి నెలవారీ జీతం ఉండదు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్ట్ బేస్డ్ ఉద్యోగాలు పెరుగుతుండడంతో నెలవారీ జీతం తీసుకునే వారి సంఖ్య తగ్గుతోంది. ఉద్యోగాల స్వభావంలో మార్పులు : ఇప్పుడు చాలా కంపెనీలు మల్టి టాలెంటెడ్ ఉద్యోగులను మాత్రమే కోరుకుంటున్నాయి. ఒకే రకమైన పని చేసే వందలాది మంది ఉద్యోగులకు బదులుగా.. తక్కువ సంఖ్యలో మల్టీ-టాస్కింగ్ చేయగల నిపుణులను నియమించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రయోజనాల మీద దృష్టి : కొన్ని కంపెనీలు ఉద్యోగులను ఆకర్షించేందుకు జీతంతో పాటు ఇతర బెనిఫిట్స్(స్టాక్ ఆప్షన్స్, బోనస్‌లు, పనిలో సౌలభ్యం, ట్రైనింగ్ అవకాశాలు) అందించడానికి సిద్ధంగా ఉంటున్నాయి. ఉద్యోగులు కూడా కేవలం జీతం కాకుండా తమ కెరీర్ కోరుకుంటున్నారు.

# భార్య, అత్తగారి వేధింపుల కారణంగా యువకుడి ఆత్మహత్య



**ఉత్తరప్రదేశ్:**జీవితాంతం కలిసుంటుందని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ చేసుకున్న నాటి నుంచే అత్తింటి వారి వేధింపులు ఓ యువకుడిని బలితీసుకున్నాయి. ఉత్తరప్ర దేశ్‌లోని ఇండస్ట్రియల్ నగరం నోయిడాకు చెందిన 33 ఏళ్ల మోహిత్ యాదవ్ అనే ఒక యువ ఇంజనీర్, తాను పనిచేస్తున్న ఇటావాలోని ఒక హోటల్ గదిలో ఉరేసుకుని బలవర్మరణానికి పాల్పడ్డాడు. తన మరణానికి ముందు అతడు రికార్డు చేసిన ఒక హృదయ విదారక వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది. దానిలో తన భార్య, ఆమె కుటుంబ సభ్యులు తనను అత్యంత దారుణంగా మానసికంగా హింసించారని పేర్కొన్నారు. బతికుండగా తన బాధను అర్థం చేసుకునే వారు లేరని ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యాడు. ఏడేళ్ల పాటు సాగిన వారి ప్రేమ ప్రయాణం, రెండేళ్ల క్రితం వివాహ బంధంతో ముగిసింది. అయితే, యువకుడి భార్యకు ఉద్యోగం వచ్చిన తర్వాత వారి దాంపత్య జీవితంలో ఊహించని కల్లోలాలు స్టార్ట్ అయ్యాయి. ఆ ప్రేమబంధం చివరకు ఇలాంటి విషాదకర ముగింపు పలకడం దురదృష్టకరం. మోహిత్ తన చివరి వీడియోలో గుండెలు పిండేసే సంచలన నిజాలను బయటపెట్టాడు. తన భార్య గర్భవతిగా ఉన్నసమయంలో అత్తగారే దగ్గరుండి అబార్షన్ చేయించారని దిగ్భ్రాంతికి గురిచేశాడు. అంతేకాకుండా, పెళ్లి సమయంలో తాను ఒక్క రూపాయి కూడా కట్నం తీసుకోలేదన్నాడు. తన కుటుంబానికి చెందిన ఆస్తులన్నింటినీ వారి పేరు మీద బదిలీ చేయకపోతే వరకట్న వేధింపుల కింద కేసు పెడతామని భార్య, అత్తింటి వారు తనను నిత్యం మానసికంగా చిత్రహింసలకు గురి చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశఆడు. తన కన్న తల్లిదండ్రులను ఉద్దేశించి కన్నీటితో క్షమాపణలు కోరుతూ తాను చనిపోయిన తర్వాత కూడా తనకు న్యాయం జరుగదని భావిస్తే, తన చితాభస్మాన్ని ఏదైనా కాలువలో కలిపేయంటూ వేడుకున్నాడు. ఈ హృదయ విదారక వీడియోను చేసుకున్నాడు.

## ఊరంతా ఖాళీ.. ఎటు చూసినా నిర్మానుష్యం..



**పాకిస్తాన్** :దాయాది దేశం పాకిస్తాన్ లో కరువు బీభత్సం సృష్టిస్తోంది. అక్కడి చారిత్రాత్మక దేరావర్ కోటకు కేవలం 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోట్నే వాలే గ్రామంపై ప్రకృతి విరుచు కుపడింది. ఒకప్పుడు మనుషుల సందడితో కళకళలాడిన ఈ గ్రామం ఇప్పుడు పూర్తిగా నిర్మానుష్యంగా మారిపోయింది. సరిగ్గా నెల రోజు క్రితం వరకు ఇక్కడ ఉన్న దాదాపు 100కుటుంబాలు నివసించేవి. కానీ నేడు ఈ ఊరంతా ఖాళీ అయిపోయింది. ఈ ఊరు నుంచి ప్రజలంతా బతుకు దెరువు కోసం వెళ్లిపోయారు. ఎందుకంటే ఈ గ్రామంలో ఒక్క చుక్క నీరు కూడా లేదు. వంద ఏళ్ల నాటి అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభం మళ్లీ ఇప్పుడు ఏర్పడింది. ఇక్కడ ఎడారి వంటి పరిస్థితులు ఏర్పాడ్డాయి. దక్షిణ పంజాబ్‌లోని చోలిస్తాన్ ఎడారి 26 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న అనేక ప్రాంతాలు సగటు కంటే తక్కువ వర్షపాతం కారణంగా తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇక్కడి ప్రాంత ప్రజలు నీటి బొట్టుకోసం ఆరాటపడుతున్నారు. తరతరాలుగా దాదాపు 1900 సహజ వర్ష ఆధారిత జలాశయాలు.. వీటిలో టోబా, చెరువులు, కుంటలు ఉన్నాయి. సంచార కుటుంబాలకు, వారి పశువులకు ముఖ్యమైన జీవనాధారంగా నిలుస్తూ వచ్చాయి. ప్రతి టోబా చారిత్రాత్మకంగా 80 నుండి 100 కుటుంబాలకు నీటిని అందించేది. కానీ ఈ సంవత్సరం చాలా టోబాలు సాధారణం కంటే ఒకటి లేదా రెండు నెలల ముందే ఎండిపోయాయి. దీని కారణంగా ఇక్కడ నివసించే ప్రజలు ఇక్కడ ఉండడం కష్టమైపోయింది. ఈ ఏడాది సరిపడా వర్షాలు లేకపోవడం, ప్రభుత్వ నీటి సరఫరా పథకాలు విఫలం కావడం, వాటి నిర్వాహణ సరిగా లేకపోవడం వల్ల కుటుంబాలు పట్టణ కేంద్రాలకు లేదా దేరావర్ కోటకు వలస వెళ్లడం మొదలు పెట్టాయి. అక్కడ ఇప్పటికీ పరిమితంగానే ప్రభుత్వ నీటి సరఫరా కొనసాగుతోంది. కానీ దానిపై కూడా ప్రజలకు నమ్మకం లేదు. మారుతున్న పర్యావరణంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

## జనాల మధ్యలో దిగిన మంత్రుల హెలికాప్టర్



**నిజామాబాద్** :తెలంగాణ మంత్రులకు పెను ప్రమాదం తప్పింది. భద్రతా అధికారుల వైఫల్యమే లేక పైలట్ నిర్లక్ష్యమో తెలీదుగానీ ఎక్కడో మైదానంలో దిగాల్సిన హెలికాప్టర్ నేరుగా జనాల మధ్యలో దిగింది. దీంతో హెలి కాప్టర్ లోని మంత్రులే కాదు ప్రజలు కూడా భయాందోళనకు గురయ్యారు. హెలికాప్టర్ ఎక్కడ మీదపడుతోందని భయపడిపోయిన ప్రజలు పరుగు తీసారు. ఈ ఘటనలో మంత్రులు, ప్రజలు సురక్షితంగా బైటపడ్డారు... కానీ కొందరు పోలీసులు మాత్రం స్వల్పంగా గాయాలపాలయ్యారు.

తెలంగాణ మంత్రులకు తప్పిన ప్రమాదం : తెలంగాణ ప్రభుత్వం నిజామాబాద్ లో 'రైతు మహోత్సవ' కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన రైతులు ఇందులో పాల్గొంటారు... ఏప్రిల్ 21 నుండి 23 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. వ్యవసాయాన్ని మరింత ఈజీ చేసేందుకు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులు, విశ్వవిద్యాలయాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తారు. ఈ రైతు మహోత్సవ కార్యక్రమం ప్రారంభం నేపథ్యంలో తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ విచ్చేసారు. ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ కు చేరుకున్న వీరు ముందుగా కలెక్టరేట్ కు వెళ్లాల్సి ఉంది... అక్కడే హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ఏర్పాట్లు చేసారు. కానీ అధికారులు, పైలట్ మధ్య సమన్వయ లోపంతో హెలికాప్టర్ నేరుగా రైతు మహోత్సవ వేడుకలు జరిగే గిరిరాజ్ కళాశాల మైదానానికి చేరుకుంది. అక్కడే ల్యాండింగ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించాడు. అయితే ఈ హెలికాప్టర్ కిందకుదిగే సమయంలో వీచే భారీ గాలికి రైతు మహోత్సవం కార్యక్రమంలో గందరగోళం ఏర్పడింది. మైదానంలో భారీగా దుమ్ము రేగడంతో పాటు స్వాగత వేదిక కూలిపోయింది. ఏం జరుగుతుందో అర్థంకాక ఈ కార్యక్రమానికి వచ్చినవారు పరుగుతీసారు. అయితే వెంటనే అప్రమత్తమైన పోలీసులు మైదానంలోని ప్రజలకుగానీ, హెలికాప్టర్ లోని మంత్రులకు గానీ ఎలాంటి ప్రమాదం జరక్కుండా చూసారు. ఈ క్రమంలోనే కొందరు పోలీసులకు గాయాలయ్యాయి. ఈ హెలికాప్టర్ గాలికి రైతుల కోసం ఏర్పాటుచేసిన స్టాళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరక్కుండా అధికారులు జాగ్రత్త పడాలని... సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు సూచించారు. మంత్రులు కూడా ప్రమాదం నుండి సురక్షితంగా బైటపడి రైతు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరో వైసీపీ కేసు కెలికిన ఏబీ వెంకటేశ్వరరావు



**అమరావతి:**ఏపీలో గతంలో టీడీపీ ప్రభు త్వంలో నిఘా విభాగాధిపతిగా పనిచేసి, అనంతరం వైసీపీ ప్రభుత్వానికి టార్గెట్ అయి రెండుసార్లు సస్పెండ్ అయిన ఐపీఎస్ ఏబీ వెంకటే శ్వరరావు అనంతరం క్లీన్ చిట్ తెచ్చుకు న్నారు. తాజాగా కూటమి ప్రభుత్వంలో కీలక పదవులు ఆశించిన ఆయనకు నిరాశ ఎదురుకావడంతో స్వయంగా రాజకీయా ల్లోకి ఎంట్రీ ఇచ్చి వైసీపీని టార్గెట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇదే క్రమంలో గతంలో వైసీపీ హయాంలో తెరపైకి వచ్చిన కేసుల్ని ఒక్కొక్కటిగా టచ్ చేస్తున్నారు. ఇప్పటికే జగన్ కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న బాధితుడు జనిపల్లి శ్రీనివాసరావు కుటుంబాన్ని కలిసి సాయం చేస్తానని హామీ ఇచ్చిన ఏబీ వెంకటేశ్వరరావు ఇవాళ కాకినాడ వెళ్లి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రమణ్యం కుటుంబాన్ని కలిశారు.

## తిరుమలకు కార్లలో వెళ్తున్నారా పోలీసుల కీలక సూచనలు



**తిరుమల:**తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎక్కడెక్కడనుంచో వచ్చే భక్తులకు తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఇవాళ కీలక సూచనలు చేశారు. వేసవి దృష్ట్యా కార్లు దగ్ధమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీంతో వాహనాలు నడిపేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ పలు సూచనలు చేశారు. వీటిని తిరుమలకు కార్లలో వచ్చే భక్తులు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు కోరుతున్నారు. ఇటీవల ఎండాకాలం లో తిరుమలకి వస్తున్న రెండు కార్లు దగ్ధం అయ్యాయని, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. కానీ రెండు కార్లు పూర్తిగా దగ్ధం అయ్యాయన్నారు ఈ విధంగా కార్లు దగ్ధం అవడానికి కారణాలు ఏమిటి అని నిపుణులను సంప్రదిస్తే పలు కారణాలు చెప్పారని, కాబట్టి తమ సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. తిరుమల ఘాట్ రోడ్డులో 500 కిలోమీటర్లపాటు ప్రయాణించిన తర్వాత కార్లు ఎక్కువ వేడెక్కడం లేదా మంటలు అంటుకోవడం, కొన్ని మెకానికల్ సమస్యలు, పర్యావరణ పరిస్థితులు, డ్రైవింగ్ శైలుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు.

## ఈ స్వీట్లను షుగర్ పేషెంట్లు కూడా తినచ్చు



**హైదరాబాద్** :ప్రస్తుతం షుగర్ వ్యాధి చాలా సాధారణం అయిపోయింది. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ వస్తే ఆహారం తీసుకునే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మరీ ముఖ్యంగా చక్కెర ఉన్న పదార్థాలు అస్సలు తినకూడదు. కానీ షుగర్ కంట్రోల్లో ఉండే స్వీట్లు కూడా ఉన్నాయి. అవెంటో ఇప్పుడు చూద్దాం. బాదం సందేశ్, అంజీర్ బర్ఫీషుగర్ పేషెంట్లు మితంగా కొన్ని రకాల స్వీట్లు తినవచ్చు. వాటిలో బాదం సందేశ్, అంజీర్ బర్ఫీ ముందు వరుసలో ఉంటాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచవు. కొబ్బరి లడ్డూ కూడా తినవచ్చు. చక్కెరకు బదులు ఖర్జూరంతో లడ్డూ చేసుకోవడం మంచిది. ఇవి షుగర్ ని పెంచవు. కొబ్బరిలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను స్థిరంగా ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ తో చేసిన కొన్నిరకాల స్వీట్స్ మితంగా తినవచ్చు. వీటిలో చక్కెర తక్కువగా ఉంటుంది.

# అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశ్యం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ఏప్రిల్ 22 :-** సమాజంలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్" కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. జిల్లాలో రెండవ విడత "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహణపై.. జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో నిరక్షరాస్యతను సమూలంగా నిర్మూలించాలి అన్న ఉద్దేశ్యంతో ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతో ముందుకు నడిపిస్తోందన్నారు. ఇప్పటికే ఒక విడత ఈ కార్యక్రమం పూర్తికాగా.. 2వ విడత కార్యక్రమాన్ని గత నెల మార్చి నుండి సెప్టెంబర్ మాసం వరకు 6 నెలల.పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చడంలో భాగంగా.. వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఎంపిక చేసి.. వారికి 6 నెలల పాటు ఆయా గ్రామాలు, వార్డుల లోనే అక్షర జ్ఞానాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. ఇందులో స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మేన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 33,132 మందికి అక్షరాస్యత లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఆరు రోజుల పాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి, జిల్లా వయోజన విద్య డిడి వెంకట సుబ్బా రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డీఈవో షాంసుద్దీన్, ఐసిడిఎస్, జిఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయిలో దోహదపడే చట్టం భూ భారతి చట్టం

● భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం



**హనుమకొండ, ఏప్రిల్ 22 :** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికే భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని మాజి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతుల సందేహాలను రెవెన్యూ అధికారులు నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తాలేత్తకుండా భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబంధించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**చిట్యాల, ఏప్రిల్ 22 :** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూఅందరికీ సమాన హక్కులు కల్పించి రాజ్యాంగాన్ని రూపొందించి భారత వ్యవస్థ ఒక అభ్యున్నతికి తోడ్పడే విధంగా అందరికి సమానమైన హక్కులను కల్పించిన యోధుడని కొనియాడారు అంబేద్కర్ జీవిత చరిత్ర చూసినట్లయితే చిన్నతనం నుండి ఎన్నో అవమానాలను అధిరోహించి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని తన జీవితం కోసం గాక పరుల జీవితం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడని అటువంటి జ్ఞానిని యోధుడిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదని అతని ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అతనిలోని రామబాణాలని వాటిని అందరూ అనుభవించాలని తమ జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలని అన్నారు తదనంతరం తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్ ధనలక్ష్మి సమీరా వాణి రాజు శివ ఎండి కలీం పాషా రామస్వామి భాస్కర్ శ్రీకాంత్ రాజేంద్రప్రసాద్ మోరిసాగర్ ఎండి షబిరుద్దీన్ పీఈటి అశోక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పదవుల కోసం రాజకీయాలు చేయవద్దు

● వైసిపి నాయకులు డబ్బులు ఇచ్చింది ఓ రౌడీ షీటర్కు..



**పులివెందుల ఏప్రిల్ 22:-** పులివెందుల పట్టణంలోని ముస్లిం సోదరులు పదవుల కోసం కాకుండా పదిమంది ముస్లింల అభివృద్ధి కోసం రాజకీయాలు చేస్తే బాగుంటుందని హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ భాష పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది వైసీపీ సోదరులు పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. బీటెక్ రవి పులివెందుల ముస్లింల కోసం ఎన్నో మంచి మంచి కార్యక్రమాలను చేపట్టారన్నారు . పట్టణంలోని ఓ ఈద్గాకు సంబంధించి వైసిపి నాయకులు 90 లక్షల రూపాయలు చెల్లించామని చెప్పడం చాలా దారుణం అన్నారు ఈద్గా కు సంబంధించిన భూమి యజమానులకు ఆ డబ్బులు ఇవ్వకుండా వైసిపికి చెందినటువంటి ఓ రౌడీ షీటర్ కు ఆ డబ్బులు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు రౌడీ సీటర్కు డబ్బులు ఇచ్చి స్థలం గల వ్యక్తులకు న్యాయం చేశామనడం చాలా దారుణమైన విషయమని దీనిని అందరూ గమనిస్తున్నారన్నారు. ఈ భూమి సుబహానకు 78 సెంట్లు అబ్దుల్ కలాం 88 సెంటు రసూల్ కు 89 సెంట్లు ఉండగా వీరికి డబ్బులు ఇవ్వకుండా మీరి స్థలాన్ని ఆక్రమించుకొని ఉన్నటువంటి వ్యక్తికి ఆ డబ్బులు చెల్లించాలని పేర్కొన్నారు. ఈద్గాను కూల్చినప్పుడు వైసీపీలోని ముస్లిం సోదరులు ఏం చేస్తున్నారో చెప్పాలన్నారు 10 సంవత్సరాల తర్వాత బీటెక్ రవి కలగ చేసుకోవడం వల్ల ఈద్గాకు మళ్లీ పూర్వ వైభవం వచ్చిందన్నారు రంజాన్ తో ఫా ముస్లింలకు సబ్సిడీ పథకాలు వంటి ఎన్నో కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారన్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని ముస్లింలకు మంచి జరిగిందని వైసీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ఒక్క మంచి కార్యక్రమాన్ని అయినా ముస్లింలకు చేశారేమో చెప్పాలన్నారు చెప్పాలని మసీదుకు సంబంధించిన డబ్బులను వాడుకున్నారని దానిని కూడా త్వరలో బయటపెడతామన్నారు సహోదరులు పదవుల కోసం కాకుండా పదిమంది ముస్లింల కోసం పని చేస్తే బాగుంటుందని వారు పేర్కొన్నారు. అవగాహన లేకుండా మాట్లాడడం చాలా దారుణమని ఏదైనా విషయాన్ని గురించి మాట్లాడేటప్పుడు పూర్తి అవగాహన కలిగి మాట్లాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు నాగిన్ భాష ,అమీర్ తదితరులు పాల్గొన్నారు

# మెగా ఛాంపియన్ షిప్ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలి...

● జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం...



**జమ్మికుంట,ఏప్రిల్ 22:** తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలలో జమ్మికుంట పట్టణం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్ వెస్టన్ జానపదం మిమిక్రీ మరియు పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు జమ్మికుంట ప్రాంతంలో ఇంత పెద్ద గొప్ప ప్రోగ్రాంని ఏర్పాటు చేసిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు గ్రౌండ్ మాస్టర్ కలేగుర సంతోష్ ఆర్గనైజర్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ను కలిసిన మెదక్ జిల్లా సమత సంఘం అధ్యక్షులు మాసనగారి నాగరాజు

**టేక్మాల్, ఏప్రిల్ 22:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ను మంగళవారం జాగ్జీవన్ రామ్ సమతా సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మాసన్న గారి నాగరాజు ఎస్సీ. ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ను ఆయన నివాసంలో . మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా లో ఎస్సీ. ఎస్టీ లపై జరుగుతున్నటువంటి దడులు, కుల బహిష్కరణలు, అవమానాలు, అంటరానితనం, చిన్నచూపు, అన్ని రంగాలలో అణిచివేతకు గురవుతున్నారని, అన్నారు.స్వతంత్రం వొచ్చి ఏండ్లు గడిచిన కులం అనే భూతం ఇంక వెంటాడుతూనే ఉంది అని అన్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం దళిత నాయకుడిపై జరిగిన హత్య యత్నం,దాడి గురించి తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య రాష్ట్రములో ఎస్సీ.ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగిన నా దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా నేనున్నానని భరోసానివ్వడం జరిగింది. మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొల్పుల రత్నన్న , మెదక్ జిల్లా జాగ్జీవన్ రామ్ సమతా సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము పవన్ కుమార్, మెదక్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్,నిజామాబాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆలూరురి శ్రీనివాస్.మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు స్వామి ఉన్నారు.



# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ వెంకట చలపతి



**రాయచోటి ఏప్రిల్ 22:** రాయచోటి పట్టణంలో వివిధ కేసుల్లో పాల్గొని రౌడీషీటర్స్ ఓపెన్ అయిన వారిని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ బి వి చలపతి పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు రాబోయే రోజుల్లో ఎవరూ కూడా ఎలాంటి నేరాల్లో పాల్గొనకూడదని,అలా నేరలలో పాల్గొని వారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని రౌడీ షీటర్ లకు కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు. పోలీసుల ఆదేశాలను దిక్కరించి నేరాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీషీటర్ లకు సీఐ హెచ్చరించారు.

# గర్భిణీలకు పౌష్టిక ఆహారం అవసరం



**రాజంపేట ఏప్రిల్ 22 :-** గర్భిణీలు కు పౌష్టికాహారం లోపం లేకుండా చూడాల్సిన అవసరం ఉందని సిడిపిఓ సుజామని తెలిపారు. రాజంపేట మండలం బోయినపల్లి వెలుగు కార్యాలయంలో పౌష్టిక ఆహార వారోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరికీ ప్రత్యేక సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. అంగన్వాడి కార్యకర్తలు అందరూ వారి వారి పరిధిలో ఉన్నటువంటి గర్భిణీ లు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించి పౌష్టిక ఆహారం లోపం లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు తయారు చేసుకుని వచ్చిన పౌష్టిక ఆహార పదార్థాలను ప్రదర్శించారు. చివరగా కొంతమంది గర్భవతులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు కల్వారి మినిస్ట్రీస్ ఉజ్జీవ మహాసభలు



**కడప ఏప్రిల్ 22:-** స్థానిక సీఎస్ఐ సెంట్రల్ చర్చ్ గౌడ్ మొదటి రోజు కల్వరి మినిస్ట్రీస్ ఉజ్జీవ మహాసభలు బెల్లంపల్లి నుంచి వచ్చిన పాస్టర్ ప్రవీణ్ , సిస్టర్ షారోన్ ఉజ్జివ మహాసభలను ప్రారంభించారు. ఈ ఉజ్జీవ మహా సభలకు అనేక ప్రాంతాల నుంచి రావడం జరిగింది. ఈ ఉజ్జివ సభలకు పాస్టర్ ప్రవీణ్ వాక్య సందేశం ఇచ్చి ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సెంట్రల్ చర్చ్ సెక్రెటరీ మనోహర్ బాబు, ట్రెజరర్ డానియల్, రాయలసీమ దయాసిస్ మండల అధ్యక్షుడు యూ సాల్మన్ బాబు, మాజీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయలు అరెస్ట్

**తలుపుల ఏప్రిల్ 22:-** మండల పరిధిలోని కుర్లి గ్రామ శివారులో హెచ్.ఎన్. ఎస్ ఎస్ కాలు సమీపం నందు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై మంగళవారం స్థానిక పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ నరసిం హుడు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి 8 మందిని అదుపులో తీసుకొని 11,700/నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు నమోదు చేశామని ఆయన తెలియజేశారు.



# స్వయంఉపాధిపై ఆశలు..



**రాజన్న సిరిసిల్ల :**నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధిపై ఆశలు పెంచుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించే దిశగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తుల పరిశీలన కార్య్ర కమం కొనసాగుతోంది. రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మార్చి 17 నుంచి ఏప్రిల్ 14వరకు జిల్లాలో పోటీపడి దరఖాస్తులు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోగా మరికొందరు మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి 23,477 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీ కార్పొరేషన్‌కు 5,946, ఎస్టీ కార్పొరేషన్‌కు 1,264, బీసీ కార్పొరేషన్‌కు 14,807, మైనార్టీ కార్పొరేషన్‌కు 815, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు 13 దరఖాస్తులు, ఈబీసీ దరఖాస్తులు 632 వచ్చాయి. దరఖాస్తులను మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో పరిశీలిస్తున్నారు.జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో ఎంపిక కమిటీలు ఈనెల 29 వరకు రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారుల్లో అర్హులు ఎవరో తేల్చనున్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి జూన్ 2న లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఎంపిక కమిటీలో ఆయా శాఖల అధికారులు పనిచేస్తారు. ప్రభుత్వం జానాభా ప్రతిపాదికన కులాల వారీగా రాజీవ్ యువ వికాసానికి యూనిట్‌లను ప్రభుత్వం కేటాయించింది. ఈ యూనిట్‌లు ఎవరికి అందుతాయనే ఆసక్తి కూడా నెలకొంది.

## భర్తపై విరక్తితో భార్య చేసింది చూస్తే షాక్ అవ్వాల్సిందే

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** ఈ మధ్యకాలంలో భార్యల చేతుల్లో హతమవుతున్న భర్తల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ఒకప్పుడు భార్యలను హింసించడం, మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుని అడ్డుగా ఉందని భార్యను తొలగించడం వంటి దారుణాలు ఎన్నో విన్నాం.. చూశాం. కానీ ఇప్పుడు అంతా రివర్స్ అయిపోయింది. భార్యలే భర్తలపై విరుచుకుపడుతున్నారు. తమ ప్రేమయణానికి అడ్డుగా వస్తున్నారని భర్తలను నిర్ధాక్షణ్యంగా వదలించుకుంటున్నారు. అంతవరకు సాఫీగా సాగుతున్న సంసారంలోకి మరొకరి ఎంట్రీతో కుదేలవుతున్న పరిస్థితి. వివాహేతర సంబంధాలు పెట్టుకుని, ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను కడతేర్చడానికి సిద్ధమైపోతున్నారు వివాహి తలు. ఇటీవల కాలంలో ఇలాంటి దారుణాలను ఎన్నో చూశాం. ఓ చోట ప్రియుడి కోసం ఓ మహిళ భర్తను చంపి డ్రమ్ముల్లో వేసి సిమెంట్‌తో పూడ్చిపెడితే.. మరోచోట ప్రియుడితో కలిసి భర్తను చంపి




కిరాతకానికి పాల్పడిందో వివాహిత. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే మహిళ గురించి తెలిస్తే మాత్రం వణికిపోవాల్సిందే. అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఆమె వదిలించుకున్న తీరు చూస్తే ఒళ్లుజలదరించకుండా ఉండదు మరి. ఈ ఘటన భాగ్యనగరం నడిబొడ్డున చోటు చేసుకుంది. ఇంతకీ అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఎంతో జాగ్రత్తగా చూసుకోవల్సిన భార్య ఏం చేసిందో ఇప్పుడు చూద్దాం.అసలేం జరిగిందంటే..కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో కట్టుకున్న భర్తను భార్య అతికిరాతంగా హత్య చేసింది. కేపీహెచ్‌బీలోని మిత్ర హిల్స్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కవిత, ఆమె భర్త సాయిలు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అయితే భర్త సాయిలు 15 సంవత్సరాలు భయంకరమైన హెచ్‌ఐవీ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా 15 సంవత్సరాలుగా భార్యాభర్తలు విడివిడిగానే ఉంటున్నారు. అయితే కొంతకాలం క్రితమే పెద్దలు పంచాయతీ పెట్టి వీరిద్దరినీ కలిపారు. దీంతో పనిచేసుకునేందుకు స్వగ్రామమైన సంగారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వచ్చారు దంపతులు. కూకట్‌పల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనికి కుదిరారు. అయితే నగరానికి వచ్చినప్పటి నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలుస్తోంది. తాగుబోతు అయిన సాయిలు తరుచూ భార్యను కొడుతూ చిత్ర హింసలకు గురుచేస్తూ ఉండేవాడు. దీంతో విరక్తి చెందిన భార్య కవిత.. భర్తను ఎలాగైన హత్య చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం చెల్లెలు, ఆమె భర్త సాయాన్ని తీసుకుంది.


## కుమార్తె అలా చేయడం వల్లే.. హత్యకు గురైన మాజీ డీజీపీ



**బెంగళూరు:**అనుమానాస్పద రీతిలో దారుణ హత్యకు గురైన మాజీ డీజీపీ ఓం ప్రకాష్ (68) కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 1981 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి నిన్న బెంగళూరులోని తన ఇంట్లో శవమై కనిపించారు. ఆస్తి తగాదాల కారణంగా భార్య పల్లవి చేతిలో హతమైన సంగతి కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆస్తి విషయమై భార్య పల్లవి భర్తతో తీవ్రంగా గొడవపడింది. ఈ క్రమంలో అతడి ముఖంపై కారం పొడి చల్లి, కట్టేసి, ఆపై కత్తితో పొడిచి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వాగ్వాదం జరిగిన సమయంలో ఒక గాజు సీసాతో కూడా దాడి చేసినట్లు సమాచారం.హత్య తర్వాత మాజీ డీజీపీ భార్య పల్లవి మరొక పోలీసు భార్యకు ఫోన్ చేసింది. తానే ఈ హత్య చేసినట్లు చెప్పింది. ఆ మహిళ తన భర్తకు విషయం చెప్పగా అతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని భార్య పల్లవిని, కుమార్తెను అదుపులోకి తీసుకున్నారు. తల్లీకూతుళ్లను దాదాపు 12 గంటలుగా విచారించిన పోలీసులకు దిగ్భ్రాంతికరమైన నిజాలు తెలిశాయి.మాజీ పోలీస్ చీఫ్ ఓం ప్రకాష్ శరీరంపై కడుపు, ఛాతీపై అనేక కత్తిపోట్లు ఉన్నాయి. దాడిలో రెండు కత్తులను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఓం ప్రకాష్ పల్లవి బంధువుకు బదిలీ చేసిన ఆస్తి విషయంలో గొడవ జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాటలతో మొదలైన వాగ్వాదం చేతల్లోకి, ఆపై హత్యకు దారితీసిందని సమాచారం. ఓం ప్రకాష్ కొడుకు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆయన కుమార్తె పాత్రపై ఆరా తీస్తున్నారు.

## ఇస్రో ఖాతాలో మరో ఘనత స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్

**హైదరాబాద్ :**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసం ధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికా రికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజే యడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఇలా ట్వీట్ చేశారు."స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌ను 60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు.మార్చి 13న, ఇస్రో తన మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.



# ఇండియా టు అమెరికా ఈ టైంలో విమాన చార్జీలు వెరీ చీప్

**హైదరాబాద్ :**ఈ వేసవిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రయాణం చేయాలనుకుంటున్న భారతీయులకు ఒక గొప్ప శుభవార్త. గత కొన్ని వేసవులతో పోలిస్తే.., ఈ సంవత్సరం విమాన ఛార్జీలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఇది విద్యార్థులు, పర్యాటకులు, కుటుంబ సభ్యులను కలవడానికి వెళ్లే వారికి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థల వ్యూహాలలో వస్తున్న మార్పులు, మెరుగైన కనెక్టివిటీ, పెరిగిన సీట్ల లభ్యత వంటి పలు కారణాలు ఈ తగ్గింపునకు దోహదపడ్డాయి.ప్రయాణికులను ఆశ్చర్యపరుస్తూ ముంబై నుండి అమెరికాకు వన్-వే విమాన టిక్కెట్ ధర మొట్టమొదటిసారిగా కేవలం 37,000 స్థాయికి తగ్గింది. అదే సమయంలో రిటర్న్ (వెళ్లి రావడానికి) ఛార్జీలు 76,000 నుండి ప్రారంభమవుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ , ముంబై నుండి శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్ వంటి అమెరికాలోని ముఖ్య గమ్యస్థానాలకు సగటు విమాన ఛార్జీలు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయి. జనవరి-ఫిబ్రవరి 2025లో చేసిన బుకింగ్‌ల ఆధారంగా, ఈ మార్గాల్లో సగటు ఛార్జీ గత ఏడాది 1.20-1.25 లక్షలు ఉండగా, ప్రస్తుతం అది 1.15 లక్షలకు తగ్గింది. బోస్టన్, ఒర్లాండో, మిచిగాన్ వంటి నగరాలకు కూడా ఛార్జీలు 1.40-1.45 లక్షల నుండి ?1.35 లక్షలకు పడిపోయాయి.- తగ్గుదలకు కారణాలు:విమానయాన రంగ నిపుణులు ఈ ధరల తగ్గుదలకు అనేక కారణాలను విశ్లేషిస్తున్నారు. విమానయాన సంస్థలు తమ ధరల నిర్ణయ పద్ధతులను, విమాన మార్గాలను (రూటింగ్)



సవరించుకున్నాయి. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని విమానాశ్రయాల ద్వారా మెరుగైన అనుసంధాన విమానాలు (కనెక్టింగ్ ఫ్లైట్స్) అందుబాటులోకి వచ్చాయి. గతంతో పోలిస్తే విమానాలలో ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య పెరిగింది. విమానయాన సంస్థలు తమ విమాన మార్గాలను మరింత సమర్థవంతంగా మార్చుకున్నాయి.-పరిశ్రమ నిపుణుల స్పందనథామస్ కుక్ (ఇండియా) , ట్రావెల్ గ్లోబల్ బిజినెస్ ట్రావెల్ ప్రెసిడెంట్ గ్రూప్ హెడ్, ఇందివర్ రస్తోగి ఈ మేరకు తగ్గుదలకు కారణాలు చెప్పారు. "వేసవి కాలం భారతీయ కుటుంబాలకు ప్రధాన సెలవుల సమయం. ఈ సంవత్సరం, ఏప్రిల్ నుండి జూన్ మధ్య కాలంలో ఢిల్లీ , ముంబై నుండి ప్రధాన అమెరికా నగరాలకు విమాన ఛార్జీలలో 5 నుండి 8 శాతం తగ్గుదలను మేము గమనించాము," అని ఆయన తెలిపారు.- తక్కువ ధరలకు టిక్కెట్లు పొందడం ఎలాప్రయాణ తేదీల విషయంలో ఫ్లెక్సిబుల్‌గా ఉండేవారు. ముఖ్యంగా మిడిల్ ఈస్టర్న్ హబ్‌ల ద్వారా ప్రయాణించే విమానాలను ఎంచుకునేవారు ఇప్పటికీ ?1 లక్ష లోపు రిటర్న్ ఛార్జీలలను పొందే అవకశం ఉంది.. నాలుగు గంటల కంటే తక్కువ లేఓవర్ (విమానం మారడానికి పట్టే సమయం) తో సౌకర్యవంతమైన కనెక్టింగ్ విమానాలు సుమారు ?85,000 ధరకే లభ్యమవుతున్నాయని తెలుస్తోంది.గతంలో భారత్-అమెరికా మధ్య పరిమిత సంఖ్యలో ప్రత్యక్ష విమానాలు ఉండటం, కొన్ని గగనతల ఆంక్షల కారణంగా ప్రయాణ సమయం ఎక్కువగా ఉండటం వలన ఛార్జీలు అధికంగా ఉండేవి. కోవిడ్ మహమ్మారి తర్వాత అంతర్జాతీయ విమాన సేవలు పునఃప్రారంభమైనప్పటికీ, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ కారణంగా విమానయాన సంస్థలు రష్యన్ గగనతలాన్ని తప్పించుకోవాల్సి వచ్చింది. దీనివల్ల ప్రయాణ మార్గాలు పొడవుగా మారి, ఛార్జీలు తగ్గలేదు. అయితే, ప్రస్తుతం పరిస్థితులు మెరుగుపడి, ఛార్జీలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తున్నాయి.భారత్-అమెరికా ప్రయాణ మార్కెట్‌లో ఎల్లప్పుడూ అధిక డిమాండ్ ఉంటుంది. ఈ వేసవిలో విమాన ఛార్జీలు తగ్గడం ప్రయాణికులకు, ముఖ్యంగా విద్య, పర్యాటకం, లేదా కుటుంబ సందర్శనల కోసం అమెరికా వెళ్లే వారికి ఎంతో అవసరమైన ఉపశమనం.

# పోప్ ఇక లేరు ఎలా చనిపోయరు ఆయన తర్వాత ఎవరు



**అమెరికా :**పోప్ ఫ్రాన్సిస్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఆయన ఆరోగ్యాన్ని క్షీణింపజేశాయి. ఈ అనారోగ్యం కారణంగానే ఆయన ఫిబ్రవరి 14 నుండి 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. గత నెలలో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పటికీ, ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటపడలేదు. చివరికి ఈ సమస్యలతో పోరాడుతూ ఆయన మరణించారు.- చివరి క్షణాల వరకు సేవలో:ఆశ్చర్యకరంగా, పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో భక్తులకు సందేశం ఇచ్చారు. దాదాపు 35,000 మంది ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "సోదర సోదరీమణులారా, హ్యాపీ ఈస్టర్..!" అని ఆయన స్వయంగా పలికారు. అయితే, ఆయన పూర్తి సందేశాన్ని ఆర్చ్ బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. ఈ సందేశంలో గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్ వంటి యుద్ధ సంక్షోభిత ప్రాంతాల్లో శాంతి నెలకొనాలని ఆయన ప్రార్థించారు. అనారోగ్యం పాలైన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ప్రజల మధ్యకు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆయన ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య ప్రయాణిస్తూ, చిన్నారులను ఆశీర్వదించారు. ఈస్టర్ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన భార్య ఉష పోప్‌ను కలిశారు. వారికి పోప్ చాక్లెట్ ఈస్టర్ ఎగ్స్‌ను బహూకరించారు.- ఫ్రాన్సిస్ నేపథ్యం:పోప్ ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా ఖండం నుండి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తి. 2013లో పోప్ బెనెడిక్ట్ రాజీనామా తర్వాత ఈ బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలతో ఆయనకున్న అనుబంధం కారణంగా "ప్రజల పోప్"గా పేరుగాంచారు. తరచూ సామాజిక అంశాలపై స్పందిస్తూ, తన అభిప్రాయాలను వెల్లడించేవారు. 2016లో రోమ్ వెలుపల, ఇతర మతాలకు చెందిన శరణార్థుల పాదాలను కడిగి, తన వినయానికి, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు.పోప్ ఫ్రాన్సిస్ మరణంతో కేథలిక్ చర్చికి కొత్త అధిపతిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియను "కాన్‌క్లేవ్" అంటారు. ఈ ప్రక్రియలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 80 ఏళ్లలోపు వయసు గల కార్డినల్స్ (చర్చిలో ఉన్నత స్థాయి మత గురువులు) అందరూ వాటికన్‌లోని సిస్టీన్ చాపెల్‌లో సమావేశమవుతారు.- పోప్ ఎన్నిక విధానం:బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా వీరంతా రహస్య ఓటింగ్ ద్వారా కొత్త పోప్‌ను ఎన్నుకుంటారు. మూడింట రెండొంతుల మెజారిటీ వచ్చే వరకు ఓటింగ్ జరుగుతూనే ఉంటుంది. కొత్త పోప్ ఎన్నిక పూర్తయిన తర్వాత, సిస్టీన్ చాపెల్ పొగ గొట్టం నుండి తెల్లటి పొగను విడుదల చేస్తారు. ఒకవేళ ఎన్నిక పూర్తి కాకపోతే నల్లటి పొగ వస్తుంది. తెల్లటి పొగ వచ్చిన తర్వాత, సెయింట్ పీటర్స్ బాల్కనీ నుండి కొత్త పోప్ పేరును అని ప్రకటిస్తారు.ప్రస్తుతానికి, పోప్ ఫ్రాన్సిస్ తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టత లేదు. కాన్‌క్లేవ్ సమావేశమై, కొత్త పోప్‌ను ఎన్నుకునే వరకు వేచి చూడాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు లేదా వారాలు.

# లిక్కర్ స్కాం ఈ ముగ్గురికే పరిమితమా

### సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి..

**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాం.. ఇప్పుడు ఏ ఇద్దరు రాజకీయ నాయకులు కలిసినా దీనికోసమే చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సీఐడీతో విచారణ జరిపించిన ప్రభుత్వం అనంతరం దర్యాప్తు బాధ్యతలను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగించింది. అయితే గత ప్రభుత్వంలో కీలక నేతలకు ఈ స్కాంతో సంబంధం ఉందని టీడీపీ ఆరోపణలు చేసినా, ప్రస్తుతం వైసీపీలోని ముగ్గురు నేతలు చుట్టూనే విచారణ సాగుతోంది. దీంతో మద్యం స్కాంలో ఆ ముగ్గురి పాత్ర? ఏంటన్న చర్చ మరింత ఆసక్తి రేపుతోంది.ఒకప్పుడు వైసీపీలో చక్రం తిప్పిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ప్రస్తుత రాజంపేట ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితుడు పి.మిథున్ రెడ్డి, మాజీ సీఎం జగన్ దూరపు బంధవు రాజ్ కసిరెడ్డిపై లిక్కర్ స్కాం ఆరోపణలు చేస్తోంది ప్రభుత్వం. ఈ కేసుతో తనకు సంబంధం



లేదని సాక్షిగా మాత్రమే తనను విచారణకు రమ్మన్నారని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెబుతున్నారు. అంతేకాకుండా ఈ స్కాంతో నేరుగా లింకు ఉందని వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి పేరును ఆయన బహిరంగంగా ప్రకటించారు. ఇదే సమయంలో మిథున్ రెడ్డి పాత్రపై తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు విజయసాయిరెడ్డి.మరోవైపు ఈ కేసులో విచారణకు రమ్మంటూ నాలుగు నోటీసులు ఇచ్చినా మాజీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి మాత్రం ఉలకుపలుకు లేకుండా తిరుగుతున్నారు. అదేసమయంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టు రక్షణతో విచారణను ఎదుర్కొన్నారు. ఐతే ఈ కేసులో ఈ ముగ్గురినే ఎందుకు ప్రశ్నిస్తున్నారనేది సస్పెన్స్ గా మారింది. పార్లమెంటు సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఏంటి? లిక్కర్ పాలసీ చేయాల్సింది సంబంధిత మంత్రి, అధికారులు, ముఖ్యమంత్రి కదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి సైతం ఇవే ప్రశ్నలు లేవనెత్తుతున్నారని చెబుతున్నారు. కానీ, అప్పట్లో ఎంపీగా పనిచేసిన విజయసాయిరెడ్డి మాత్రం తన ఇంట్లో లిక్కర్ పాలసీ మీటింగు రెండు సార్లు నిర్వహించారని, దానికి మిథున్ రెడ్డి వచ్చారని చెప్పడంతో ఆయన ఇరుక్కున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయసాయిరెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు ఎలా పరిగణిస్తారనేది ఆసక్తి రేపుతోంది. మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి కలిసి లిక్కర్ వ్యాపారం చేశారని, అందుకు తాను రూ.100 కోట్లు అప్పుగా ఇప్పించానని కూడా సాయిరెడ్డి చెప్పడంతో ఆ ఇద్దరూ అంటున్నారు.

# ఇది విమానమా వింత లోకమా..ఆకాశంలోనూ రాజభోగమే



**సౌదీ అరేబియా:**సౌదీ అరేబియా వాసుల గురించి ప్రత్యేకంగా చేప్పేదేముంది.. లగ్జరీ జీవితానికి పెట్టి పుట్టినోళ్లు వాళ్లంతా. ఖరీదైన కార్లు, పెద్ద పెద్ద షిప్పులు అంటే వాళ్లకు అమితమైన ఇష్టం. ఇప్పుడు వాళ్ల ఎయిర్ లైన్స్ అయిన రియాద్ ఎయిర్ కూడా ఓ అదిరిపోయే లగ్జరీ విమానాన్ని తీసుకొచ్చింది ఈ విమానం లోపల డిజైన్ చూస్తే ఎవ్వరైనా ఫిదా అయిపోవాల్సిందంతే. బోయింగ్ 787-9 అనే ఈ విమానానికి సంబంధించిన వీడియో ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టగానే అందరూ "అబ్బా ఏమి ఉందిరా బాబూ" అంటూ నోరెళ్ల బెడుతున్నారు. అంతా మోడ్రన్ టెక్నాలజీతో పాటు లగ్జరీ హంగులతో విమానాన్ని నింపేశారు. ఈ ఏడాది ఆఖరుకల్లా మనం కూడా ఈ విమానంలో చక్కర్లు కొట్టొచ్చని సమాచారం. రియాద్ ఎయిర్‌లైన్స్‌కు ఇది ఓ పెద్ద మైలు రాయని నిపుణులు అంట్నున్నారు.రియాద్ ఎయిర్‌లైన్స్ వాళ్లు దీనిని మొదటి నుంచి డిజిటల్ ఎయిర్‌లైన్‌లా డిజైన్ చేశారు. ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా, టెక్నాలజీతో అన్నీ సెట్ చేశారు.. సౌకర్యాల్లో, కొత్తదనంలో, కంఫర్ట్‌లో కొత్త రూల్స్ తీసుకొస్తున్నారు. రియాద్ ఎయిర్‌లైన్ వాళ్లు తమను తాము ప్రపంచంలోనే మొట్టమొదటి రియల్ డిజిటల్ ఎయిర్‌లైన్‌గా చెప్పుకుంటున్నారు.ఈ కొత్త విమానం లోపలంతా సౌదీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉంటుంది. అక్కడి కళలు, డిజైన్లు, స్మార్ట్ టెక్నాలజీ అన్నీ కలిపి ఒక అద్భుతంలా తయారు చేశారు. ఎకానమీ క్లాస్ నుంచి బిజినెస్ క్లాస్ వరకు ఎవ్వరూ ప్రయాణం చేసినా ఒకే లాంటి క్వాలిటీ, కంఫర్ట్ ఉండే విధంగా చూసుకున్నారు. విమానం లోపల అంతా చాలా సౌకర్యంగా, హాయిగా ఉంటుందటి టాక్.రియాద్ ఎయిర్ ఉంటుంది.

# వంశీ 68 డేస్ ఇప్పట్లో ఊరట దక్కదా

**గన్నవరం:**మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ ను హైకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 13న సత్యవర్ధన్ కిడ్నాపు కేసులో అరెస్టు అయిన వంశీ సుమారు 68 రోజులుగా జైలులోనే రిమాండు ఖైదీగా ఉన్నారు. తొలుత సత్యవర్ధన్ కిడ్నాపు కేసులో అరెస్టు అయిన వంశీపై వరుసగా వివిధ కేసులు నమోదు చేయడంతో ఆయన అనేక చిక్కుముళ్ల మధ్య చిక్కుకుపోయారంటున్నారు. దాదాపు ప్రతి కేసులోనూ కోర్టు రిమాండ్ విధిస్తుండటంతో వంశీ ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి నిరాశే ఎదురైంది. గన్నవరంలో స్థలం ఆక్రమణ అభియోగాలు ఎదుర్కొంటున్న వంశీకి బెయిల్ ఇవ్వాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. వంశీ బెయిల్ పిటిషన్ పై ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు న్యాయవాది గడువు కోరడంతో హైకోర్టు కేసు విచారణను



వాయిదా వేసింది.గన్నవరం టీడీపీ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో పనిచేసిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే ఆరోపణతో వంశీని విషయం తెలిసిందే.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ఐపిఎల్ లో రూ.27 కోట్లు, మరి బిసిసిఐ నుండి ఎంతొస్తుందో తెలుసా



అదృష్టమంటే టీమిండియా క్రికెటర్ రిషబ్ పంత్ ది. ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో అత్యధిక ధరకు అమ్ముడుపోయాడు. అతడిని రూ.27 కోట్లకు కొనుగోలు చేసి లక్నో సూపర్ జాయింట్స్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇలా ప్రస్తుతం ఐపిఎల్ లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్న పంత్ కు బిసిసిఐ కూడా బంపరాఫర్ ఇచ్చింది. బిసిసిఐ నిర్ణయంతో పంత్ కు మరో రూ.5 కోట్లు కలిసివస్తున్నాయి. ఇలా ఐపిఎల్, బిసిసిఐ కాంట్రాక్ట్ ద్వారా పంత్ భారీగా సంపాదిస్తున్నాడు... స్టార్ ఆటగాళ్లకు దక్కని అవకాశాలు పంత్ కు వస్తున్నాయి. తాజాగా భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ 2024-25 వార్షిక కేంద్ర కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తం 34 మంది ఆటగాళ్ళు ఉన్నారు. నలుగురు ఆటగాళ్లకు గ్రేడ్, ఆరుగురికి గ్రేడ్, ఐదుగురికి గ్రేడ్, 19 మందికి %జ% గ్రేడ్ లభించింది. వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి వంటి కొత్త ఆటగాళ్ళు జట్టులోకి వచ్చారు. వీళ్ళందరికీ గ్రేడ్ లభించింది. రిషబ్ పంత్ గ్రేడ్ నుండి గ్రేడ్ కి ప్రమోట్ అయ్యాడు. అంటే ఇంతకాలం అతడు బిసిసిఐ నుండి రూ.3 కోట్లు అందుకుంటే ఇకపై రూ.5 కోట్లు అందుకోనున్నాడు. ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వస్తారా లేదా అనే అనుమానాలున్నాయి.. ఈ సమయంలో ఇద్దరు ఆటగాళ్లకు బిసిసిఐ కేంద్ర కాంట్రాక్ట్‌లో చోటు కల్పించింది. 2023-24 కాంట్రాక్ట్ జాబితాలో ఇద్దరూ ఉన్నారు... కానీ కొన్ని కారణాల వల్ల వాళ్ల కాంట్రాక్ట్ రద్దు అయ్యింది. బిసిసిఐ రూల్స్ ప్రకారం దేశవాళీ క్రికెట్ ఆడకపోవడమే వారి కాంట్రాక్ట్ రద్దుకు ప్రధాన కారణం. అయ్యర్ ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు... ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్లో కూడా అతని బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. అదేవిధంగా ఇషాన్ కూడా దేశవాళీ క్రికెట్‌లో బాగా ఆడాడు. దీంతో వారిని తిరిగి కాంట్రాక్ట్ జాబితాలో చేర్చారు.టీమిండియా సీనియర్లు రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, విరాట్ కోహ్లీ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అయినప్పటికీ బిసిసిఐ వారిని గ్రేడ్‌లో ఉంచింది. అంటే ఈ ముగ్గురు ఆటగాళ్లు రాబోయే కొంతకాలం వరకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ప్రణాళికలో భాగంగా ఉంటారు. ఇందుకోసం వీరికి రూ.7 కోట్ల సాలరీ ఇస్తుంది బిసిసిఐ.ఈ కొత్త కేంద్ర కాంట్రాక్ట్ అక్టోబర్ 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు ఉంటుంది. ఈకాలంలో వారివారి గ్రేడ్ ఆధారంగా బిసిసిఐ నుండి డబ్బులు లభిస్తాయి.బిసిసిఐ విడుదల చేసిన కొత్త కేంద్ర కాంట్రాక్ట్ జాబితాలో ఆటగాళ్ల లాభనష్టాల గురించి మాట్లాడితే... ఆస్ట్రేలియా పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్‌ను కాంట్రాక్ట్ నుండి తొలగించారు. శార్దూల్ ఠాకూర్, ఆవేష్ ఖాన్‌లను కూడా జాబితా నుండి తొలగించారు, ఎందుకంటే వారు గత ఏడాదిలో టీమ్ ఇండియా తరపున ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. జితేష్ శర్మ కూడా తన స్థానాన్ని కోల్పోయాడు, దీనికి ప్రధాన కారణం సంజు శాంసన్ జట్టులో ఉండటమే. కెఎస్ భరత్ కూడా జాబితా నుండి బయటకు వెళ్లిపోయాడు. అయితే రిషభ్ పంత్‌కు మాత్రం ప్రమోషన్ లభించింది... అతన్ని గ్రేడ్‌కు మార్చారు.గ్రేడ్ లో ఎలాంటి మార్పులు లేవు... రూ.7 కోట్ల వార్షిక కాంట్రాక్ట్ గల ఈ గ్రేడ్ లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్నారు. ఈ కేటగిరీ అన్ని ఫార్మాట్లలో ఆడే కీలక ఆటగాళ్లకు ప్రత్యేకం.కారు ప్రమాదం నుండి పూర్తిగా కోలుకుని టీమిండియా లో చేరిన పంత్ గతంలో గ్రేడ్ లో ఉంటే ప్రస్తుతం గ్రేడ్ (రూ.5 కోట్లు) లో చేరాడు. అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో పంత్ వచ్చాడు. బిసిసిఐ నలుగురు కొత్త ఆటగాళ్లకు గ్రేడ్ కాంట్రాక్ట్స్ ఇచ్చింది... వీరిలో మన తెలుగబ్బాయి నితీష్ కుమార్ రెడ్డితో పాటు హర్షిత్ రాణా, అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

# సన్ రైజర్స్ హైదరాబాద్ ఆ కుర్చీని మడత పెట్టి



దేశంలో ఇప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందడి నడుస్తోంది. మొత్తం 200 మంది అంతర్జాతీయ, జాతీయ క్రికెటర్లు భారత్ లోని వివిధ నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్ ల కోసం బస చేశారు. మరోవైపు వీరంతా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు.సినిమాలు.. క్రీడలు చాలా దగ్గరి సంబంధం ఉన్నవి అనే సంగతి తెలిసిందే. గత కొన్ని సీజన్ల నుంచి ఈ బంధం బహిరంగంగా కనిపిస్తోంది. ఉదాహరణకు పాన్ ఇండియా సినిమాగా రికార్డు బద్దలు కొట్టిన పుష్ప-1లోని తగ్గేదేలే మేనరిజంను ఆస్ట్రేలియా బ్యాట్స్ మన్ డేవిడ్ వార్నర్ చాలాసార్లు మైదానంలో చేసి చూపాడు.తాజాగా సన్ రైజర్స్ జట్టులోని గత ఏడాది వచ్చిన తెలుగు సినిమా 'గుంటూరు కారం'లోని బాగా పాపులర్ అయిన పాట 'ఆ కుర్చీని మడతపెట్టి' పాటకు స్టెప్పు లేశారు.హైదరాబాద్ లోనే అనుకుంటా.. ఎక్కడ జరిగిందో కానీ.. ఓ కార్యక్రమంలో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, తెలుగు ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.అక్కడ భారీ తెర మీద గుంటూరు కారంలోని ఆ కుర్చీని మడతపెట్టి సాంగ్ ప్లే అవుతుండగా ఇషాన్ కిషన్, నితీశ్ రెడ్డి స్టెప్పులేశారు. క్లాసెన్, హెడ్ దానిని ఎంజాయ్ చేశారు. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కాగా, త్రివిక్రమ్ దర్శకత్వంలో 2024లో వచ్చిన గుంటూరు కారం సినిమాలో సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటించారు. మహేశ్ అందానికి తోడు కథ, కథనం, స్క్రీన్ ప్లే అన్నీ బాగున్నా.. టైమ్ మాత్రం బాగోలేక ఈ సినిమా ఫెయిల్యూర్ జాబితాలో చేరింది. అయితే, అప్పటి సినిమాల ప్రభావంతోనే ఇలా జరిగిందని కొందరు జస్టిఫికేషన్ ఇస్తుంటారు. టీవీ, ఓటీటీలో గుంటూరు కారం చూసినవారిలో చాలామంది ఆ సినిమాను ఫ్లాప్ అని అంటే ఒప్పుకోరు.. మరీ ముఖ్యంగా క్లయిమాక్స్ కు ముందుగా రాజమండ్రి రాగమంజరి అంటూ సాగుతూ 'ఆ కుర్చీని మడత పెట్టి' సాంగ్

# బంగారం కాదు, రాగి కొని పెట్టుకోండి



ఓ 50 ఏళ్ల క్రితం తులం బంగారం ధర రూ. 540 ఉండేది అంటే నమ్ముతారా. నమ్మడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. 1975లో భారతదేశంలో తులంగా బంగారం కేవలం రూ. 540కి లభించింది. మరి ఇప్పుడు తులం ఏకంగా లక్షకు చేరింది. దీంతో ఆ సమయంలో బంగారం కొనుగోలు చేసి ఉండింటే ఈరోజు ఎంత బిందాస్‌గా ఉండేవాళ్లమన్న ఆలోచన రావడం సర్వసాధారణం. అయితే ఇప్పుడు ఎంతో కొంత బంగారం కొనుగోలు చేసి పెట్టుకుందామన్న ఆ ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. ఇన్వెస్టర్లు సైతం బంగారం జోలికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. అయితే రాగి భవిష్యత్తులో బంగారంగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. రాగి ఏంటి, బంగారంలా మారడం ఏంటని ఆలోచిస్తున్నారా.? అయితే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. భవిష్యత్తులో రాగి బంగారంగా మారనుందని చెప్పింది మరెవరో కాదు మల్టీ నేషనల్ మైనింగ్ సంస్థ వేదాంతా గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్. ఈయన రాగిని నెక్ట్స్ గోల్డ్‌గా అభివర్ణించారు. భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో రాగి ప్రాముఖ్యత భారీగా పెరగనుందని ఆయన అన్నారు.

ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి మౌలిక సదుపాయాలు, ఏఐ, రక్షణ పరికరాలలో కాపర్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఆయన ప్రస్తావించారు. కెనడాలోని బారిక్ గోల్డ్ సంస్థ తన పేరులో గోల్డ్ పదాన్ని తొలగించి కేవలం 'బారిక్'గా మార్చడం గ్లోబల్ స్థాయిలో కాపర్ గనులపై పెరగనున్న ప్రాధాన్యతకు సంకేతంగా ఆయన చెప్పుకొచ్చారు. భారతీయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అగర్వాల్ ఈ సందర్భంగా సూచించారు. రాగిపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. వర్ధమాన పారిశ్రామికవేత్తలు, యువ పెట్టుబడిదారులు ఆశాజనకమైన, భవిష్యత్తు ఉన్న లోహాలపై దృష్టి సారించి ఈ అవకాశాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇక రాగి వంటి ముఖ్యమైన ఖనిజాలను ప్రోత్సహించేందుకు జాతీయ మిషన్‌ను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

ప్రస్తుతం కాపర్ వినియోగం భారీగా పెరుగుతోందని అగర్వాల్ తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా కాపర్ గనులను పునరుద్ధరించాలని అన్నారు. రాగికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# పంజాబ్ ఆటగాడికి లిప్ లాక్ ఇచ్చిన ప్రీతి జింటా



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దాని వల్ల కొన్ని అనర్థాలు కూడా ఉన్నాయి. ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను కలుసుకున్నట్టు ద్వారా చిత్రీకరిస్తున్నారు. క్రికెటర్ షమీ, టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు ద్వారా పెళ్లి చేశారు. అలాగే హీరో ప్రభాస్, హీరోయిన్ అనుష్కలకు పెళ్లి చేసి, పిల్లల్ని కూడా కన్నట్టుగా ద్వారా చూపించారు. చాలామంది సెలబ్రిటీలు బాధితులుగా మారుతున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింటా కూడా చేరారు.తాజాగా సోషల్ మీడియాలో ప్రీతి జింటాకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ప్రీతి జింటా పంజాబ్ కెప్టెన్ అయ్యార్‌కు లిప్ లాక్ ఇచ్చినట్టుగా చిత్రీకరించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. ఈ వీడియోపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఇలాంటి వీడియోలు క్రియేట్ చేయడానికి సిగ్గుడాలంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లై, ఇద్దరు పిల్లలున్న మహిళను ఇలా చిత్రీకరిస్తారా అంటూ వారు ఫైర్ అవుతున్నారు. సెలబ్రిటీల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని మహిళలు ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇక ప్రీతి జింటా విషయానికి వస్తే.. ప్రీతి జింటా సైతం పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ల్లో సందడి చేస్తుంటారు. పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రీతి జింటా సహ యజమానిగా కొనసాగుతున్నారు.ప్రీతి జింటా జట్టు మ్యాచ్‌లలో తరచుగా కనిపిస్తూ, జట్టును ఉత్సాహపరుస్తూ ఉంటారు..ఈ ఏడాది జరుగుతున్న ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు అదరగొడుతుంది.ప్రీతి జింటా వ్యక్తిగత విషయానికి వస్తే.. ఆమె 2016లో అమెరికన్ వ్యాపారవేత్త జీన్ గుడ్‌ఎనఫ్‌ను వివాహం చేసుకున్నారు. దంపతులకు 2021లో సరోగసీ ద్వారా కవల పిల్లలు జన్మించారు. వీరికి ఒక బాబు (జై) , ఒక పాప (జియా) ఉన్నారు.ప్రస్తుతం ఆమె తన కుటుంబంతో లాస్ ఏంజెలెస్‌లో నివసిస్తున్నారు.

# జస్ట్ రూ.50 వేలు చెల్లించి టొయోటా ఫార్చ్యూనర్ కారు



ఇంజిన్‌తో వస్తుంది. అంతేకాకుండా 166 పవర్, 245 గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. విశాలమైన 7 సీట్లు కలిగిన ఈ కారు కొనాలని చాలా మంది కలలు కంటారు. అందుకే టొయోటా చక్కటి ఈఎంఐ ప్లాన్ తో వినియోగదారుల ముందుకొచ్చింది.

టొయోటా ఫార్చ్యూనర్ బెస్ట్ ఫీచర్స్ కలిగిన చాలా మంది దీని ధర చూసి కొనేందుకు ముందుకు వచ్చే వారు కాదు. అందుకే టొయోటా సరసమైన ఆర్థిక ప్రణాళికతో వినియోగదారుల ముందుకొచ్చింది. టొయోటా ఫార్చ్యూనర్ ఆన్ రోడ్ ధర దాదాపు రూ.39.32 లక్షలు.అయితే కేవలం రూ.50,000 ముందస్తుగా చెల్లించి ఈ కారు ఇంటికి తీసుకెళ్లవచ్చు. మిగిలిన రూ.38.82 లక్షలకు కారు లోన్ తీసుకోవచ్చు. మీరు 10 సంవత్సరాల వరకు లోన్ పెట్టుకుంటే నెలవారీ రూ.47,000 నుండి రూ.49,000 వరకు ఉంటుంది. వడ్డీ రేటును బట్టి ఇది సాధారణంగా 9 % నుండి 10 % వరకు మారుతుంది. లాంగ్ టర్మ్ పెట్టుకోవడం వల్ల బడ్జెట్ సమస్యలు రాకుండా ఉంటాయి. ఫార్చ్యూనర్ డ్రైవింగ్ లగ్జరీని ఆస్వాదించడానికి అవకాశం కలుగుతుంది. అయితే లోన్ ఇచ్చే సంస్థల మధ్య నిబంధనలు, షరతులు, వడ్డీ రేట్లు మారవచ్చు. లోన్‌ను త్వరగా తిరిగి చెల్లించాలనుకునే వారికి 7 సంవత్సరాల (84 నెలలు) వ్యవధి కూడా అందుబాటులో ఉంది. ఇలా చేస్తే నెలకు దాదాపు రూ.62,458 పడుతుంది. మీరు ప్రతి నెలా మంచి ఆదాయం సంపాదిస్తుంటే ఈఎంఐ విధానం సెలక్ట్ చేసుకోవడం బెటర్. ఇది మీకు లాంగ్ టర్మ్ లో వడ్డీ భారాన్ని తగ్గిస్తుంది. ఫార్చ్యూనర్ కేవలం స్టైల్ గురించి మాత్రమే కాదు. ఇది క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పవర్ అడ్జస్టబుల్ మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్ వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉంది. వివిధ రంగుల్లో లభిస్తుంది.

# ఉప్పల్ స్టేడియంలో భారత మాజీ కెప్టెన్ కు హెచ్‌సీఏ షాక్



భారత మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ కు ఘోర అవమానం జరిగింది. హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలోని నార్త్ స్టాండ్ నుండి ఆయన పేరును తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హెచ్‌సీఏను ఆదేశించారు.అయితే, ఈ ఉత్తర్వులపై స్టే విధించాలని కోరుతూ భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాలని యోచిస్తున్నాడు. సభ్య విభాగాలలో ఒకటైన లార్డ్స్ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా జస్టిస్ (రిటైర్డ్) ఈశ్వరయ్య ఈ నిర్ణయం తీసుకున్నారు. అజారుద్దీన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అప్పటి అధ్యక్షుడిగా తన పదవిని దుర్వినియోగం చేశాడని ఆరోపించడంతో పాటు ఇందులో విరుద్ధమైన ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. 99 టెస్టులు, 334 వన్డేలు ఆడిన మహ్మద్ అజారుద్దీన్ 2019 డిసెంబర్‌లో మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూర్చుని నార్త్ స్టాండ్‌కు తన పేరు పెట్టాలనే తీర్మానాన్ని ఆమోదించారు. అయితే, ఒక అధ్యక్ష స్థానంలో ఉండి స్టేడియంలోని ఒక స్టాండ్ కు తన పేరును పెట్టాలనే నిర్ణయాలు తీసుకుని నిబంధనలను ఉల్లంఘించారని పిటిషన్‌లో ఆరోపించారు. విచారణ తర్వాత ఈ నిర్ణయం చెల్లదనీ, ఇందులో వ్యక్తిగత, విరుద్ధమైన ప్రయోజ నాలున్నాయని పేర్కొంటూ జస్టిస్ ఈశ్వరయ్య తీర్పును ఇచ్చారు.నిబంధనల ప్రకారం ఏదైనా ప్రతిపాదనను సాధారణ సమావేశం ఆమోదించాలి. 'ఈ ఉత్తర్వుపై స్టే విధించాలని నేను ఖచ్చి తంగా చట్టపరమైన సహాయం తీసుకుని హైకోర్టులో అప్పీల్ చేస్తాను' అని అజారుద్దీన్ తెలి పారు. ఒక భారత కెప్టెన్ పేరును తొలగించమని అడగడం సిగ్గుచేటు అంటూచేశారు.

# చమురు దిగుమతులు జూమ్..



**న్యూఢిల్లీ:** మన దేశ చమురు దిగుమతులు ఏటికేటికి పెరిగిపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత్.. విదేశాల నుంచి 24.24 కోట్ల టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోలిస్తే ఇది 4.2 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన మొత్తం చమురు అవసరాల్లో 89.1 శాతం దిగుమతుల ద్వారానే భర్తీ అయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది అర శాతం ఎక్కువ. ఇదే సమయంలో దేశీయ చమురు ఉత్పతి మాత్రం 2.94 కోట్ల టన్నుల నుంచి 2.87 కోట్ల టన్నులకు పడిపోయింది.పెరిగిన భారం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో చమురు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి బిల్లు 15,630 కోట్ల డాలర్ల నుంచి 16,100 కోట్ల డాలర్లకు (సుమారు రూ.13.76 లక్షల కోట్లు) చేరింది. ఇదే సమయంలో గ్యాస్ దిగుమతులూ 15.4 శాతం పెరిగి 3,669.9 కోట్ల ప్రామాణిక ఘనపు మీటర్ల (ఎంఎంఎస్‌సీఎం)కు చేరాయి. కాగా దేశీయ గ్యాస్ ఉత్పత్తి 3,611.3 ఎంఎంఎస్‌సీఎంకు పడిపోయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 0.9 శాతం తక్కువ.ఇంధన స్టోరేజీలోకి రూ.4.79 లక్షల కోట్ల పెట్టుబడులు: మన దేశ ఇంధన స్టోరేజీ రంగం 2032 నాటికి భారీగా పెట్టుబడులను ఆకర్షించనుంది. ఇది ఎంత లేదన్నా రూ.4.79 లక్షల కోట్ల వరకు ఉంటుందని ఇండియా ఎనర్జీ స్టోరేజీ అలయెన్స్ (ఐఈఎసఏ) అంచనా. 2026-32 మధ్య కాలంలో ఈ రంగం ఐదింతలు పెరగనుంది. టెక్నాలజీ నవకల్పనలతో గత రెండున్నర సంవత్సరాల్లో నెలకు ఒక మెగావాట్ ఇంధన స్టోరేజీ ఖర్చులు రూ.10 లక్షల నుంచి ఐఈఎసఏ తెలిపింది.

# ఈ వారం నిలదొక్కుకుంటేనే




దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మిశ్రమంగా కదలాడే అవకాశాలున్నాయి. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్సకు విరామం ప్రకటించటంతో గత వారం దుమ్ము రేపిన మార్కెట్లు ఈ వారం పుంజుకుంటే నిలదొక్కుకున్నట్టే. ఇక ప్రపంచ మార్కెట్లతో సంబంధం లేకుండా దేశీయ మార్కెట్లు స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ, ఇన్‌ఫ్రా, మెటల్స్, ఆటోమొబైల్ యాన్సిలరీ రంగాల షేర్లు బలహీనంగా ఉన్నా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఏవియేషన్, షిప్ బిల్డింగ్, టెలికాం రంగ షేర్లు బుల్లిషగా ఉన్నాయి. నిఫ్టీ 23,850 ఎగువన నిలదొక్కుకోవటం కీలకం. అంతర్జాతీయ పరిణామాలు, ట్రంప్ వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండటం మంచిది.స్టాక్ రికమండేషన్స్ఎన్‌టీపీసీ గ్రీన్: గత డిసెంబరు నుంచి డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తున్న ఈ షేరు ప్రస్తుతం ఐపీఓ స్థాయి వద్ద కదలాడుతోంది. మంచి బేస్ ఏర్పడింది. మూమెంటమ్, డెలివరీ వాల్యూమ్ క్రమంగా పెరుగుతోంది. గత గురువారం రూ.108 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.100/105 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.135/145 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.95 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# స్టాక్ మార్కెట్లో వరుసగా ఐదో రోజూ లాభాలే లాభాలు



వారం ఆరంభంలోనూ భారత స్టాక్ మార్కెట్లలో బుల్ ర్యాలీ కొనసాగింది. దీంతో వరుసగా ఐదు సెషన్లలో భారత మార్కెట్ సూచీలు లాభాలతో ముగిసినట్టైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 855.30 పాయి ంట్లు లేదా 1.09 శాతం పెరిగి 79,408.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 273.90 పాయింట్లు లేదా 1.15 శాతం పెరిగి 24,125.55 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ ఇవాళ్టి సెషన్లో కూడా భారీగా పెరిగింది. 1,014.30 పాయింట్లు లేదా 1.87 శాతం పెరిగి 55,304.50 దగ్గర స్థిరపడింది.మరోవైపు నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 2.50 శాతం, 2.21 శాతం లాభాలతో ముగిశాయి.బీఎస్ఈ సెన్సెక్స్ వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్లలో 7.5 శాతం లేదా 5,562 పాయింట్లు లాభపడగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్ 7.7 శాతం లేదా 1,726 పాయింట్లు పెరగడం విశేషం. బ్యాంకింగ్ రంగ షేర్లు, ఐటీ, ఆటో రంగాల్లో భారీ కొనుగోళ్లతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు బుల్ ర్యాలీని కనబరిచాయి. టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4.91 శాతం వరకు లాభపడ్డాయి. ఇక, సెన్సెక్స్‌లోని 30 షేర్లలో 23 షేర్లు ఇవాళ లాభాల్లో ముగియడం మరో విశేషం.మొత్తంగా ఇవాళ (సోమవారం) 91 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, భారతీ లాభాల్లో ముగిశాయి.

# ఒక్క రోజులోనే భారీగా పెరిగిన బంగారం



ప్రపంచ ఆర్థిక అస్థిరత కారణంగా భారతదేశంలో బంగారం ధర భారీగా పెరుగు తోంది. ముఖ్యంగా అక్షయ తృతీయ దగ్గరప డుతోంది. ఈ సమయంలో కనీసం గ్రాము బంగారం అయినా కొనాలని చాలా మంది భారతీయులు అనుకుంటూ ఉంటారు. కానీ, వారి ఆశలకు బంగారం ధర కళ్లెం వేస్తోంది. రోజు రోజుకీ ధర ఆకాశాన్ని అంటుంది. తాజాగా ఒక్క రోజులోనే భారీగా పెరిగింది. మరి, ఇప్పుడు ధర ఎంత పెరిగింది..? ఎంతకు చేరుకునే అవకాశం ఉంది అనే విషయాలు తెలుసుకుందాం..ఇప్పటికే బంగారం ధర రూ.లక్షకు చేరువలో ఉంది. మరి కొద్దిరోజుల్లో అది రూ.1.25 లక్షల దాకా కూడా వెళ్లే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే సామాన్యుల బంగారం కొనాలనే కోరిక ఎప్పటికీ కోరికగానే మిగిలిపోతుంది.గత ఐదు సంవత్సరాల్లో, బంగారం ధర 110% కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఏప్రిల్ 2020లో 10 గ్రాములకు రూ.44,906గా ఉండగా, ఏప్రిల్ 2025లో రూ.95,239కి చేరుకుంది. వాణిజ్య వివాదాలు,అమెరికా మాంద్యం ముప్పు వంటి అనేక ప్రపంచ ఆర్థిక కారకాల వల్ల ఈ ధర పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు.అంతర్జాతీయ బంగారం ధర ఔన్స్‌కు 3,700కి చేరుకుంటుందని, వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే4,500కి చేరుకుంటుందని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సన్నీ డియోల్ అసలు స్టామినా బయటకు..



సన్నీ డియోల్ ప్రస్తుతం జాట్ సినిమాతో బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్నాడు. ఆయన తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో తీసిన జాట్ మూవీ థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. అయితే ఇది నెమ్మదిగా పుంజుకోవడం విశేషం.ఇప్పుడు ఏ సినిమా అయినా మొదటి వారానికే క్లోజ్ అవుతుంది. కానీ రెండో వారం కూడా నిలబడిందంటే అది హిట్ గ్యారంటీ. ఈ నేపథ్యంలో సక్సెస్ దిశగా వెళుతోందని చెప్పొచ్చు. ఇక తాజాగా కలెక్షన్లు బయటకు వచ్చాయి. చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. 11 రోజుల్లో ఈ చిత్రం వంద కోట్లు దాటినట్టుగా వెల్లడించింది. 102.13 కోట్లు వసూలు చేసినట్టుగా వెల్లడించింది.మాస్ కమర్షియల్ మూవీ సింగిల్ స్క్రీన్స్ లో విజయవంతంగా రన్ అవుతుందని, మాస్ ఆడియెన్స్ సెలబ్రేట్ చేస్తున్నట్టుగా వెల్లడించారు. అయితే ట్రేడ్ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ మూవీ సుమారు ఎనభై కోట్లు రాబట్టిందని అంటున్నారు. మాస్ యాక్షన్ కమర్షియల్ మూవీగా తెరకెక్కింది గోపీచంద్ తన మార్క్ భారీ యాక్షన్ సీన్లతో సినిమాని డిజైన్ చేశారు. సన్నీ డియోల్ ని మరో బాలకృష్ణలా చూపించారు.అయితే కథ పరంగా ఇది రెగ్యూలర్ కమర్షియల్ ఫార్మాట్‌లో ఉండటం గమనార్హం. ఇదే సినిమాకి మైనస్. కొత్త పాయింట్ ఉండి ఉంటే సినిమా వేరే లెవల్‌లో ఉండేది. మాస్, యాక్షన్ మూవీస్‌ని ఇష్టపడేవారు ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ప్రారంభంలో కాస్త డల్‌గానే ప్రదర్శించబడింది. కానీ తర్వాత నెమ్మదిగా పుంజుకుంది. రెండో వారంలో మంచి కలెక్షన్లు రావడంతో ఇది వంద కోట్ల వరకు వెళ్లిందని చెప్పొచ్చు. అయితే ఇప్పుడు ఈ మూవీకి అక్షయ్ కుమార్ వల్ల దెబ్బ పడే ఛాన్స్ ఉంది. దానికి పాజిటివ్ టాక్ రావడంతో ఈ మూవీపై ప్రభావం పడుతుంది. మూడో వారంలో నిలబడేదాన్ని బట్టి ఈ మూవీ విజయం ఆధారపడి ఉంది. చిత్రంలో సన్నీ డియోల్ హీరోగా నటించగా, రెజీనా హీరోయిన్ గా చేసింది.

## నితిన్ 'తమ్ముడు' రిలీజ్ డేట్, తెలివిగా ప్లాన్ చేశారుగా.. విశ్వంభర కంటే ముందుగానే..



యంగ్ హీరో నితిన్ కి ఇటీవల రాబిన్ హుడ్ చిత్రం తో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నితిన్ ఆశలు పెట్టుకున్నంతగా ఈ చిత్రం ఆడలేదు. వాస్తవానికి రాబిన్ హుడ్ బ్యాడ్ మూవీ ఏమీ కాదు. కానీ వర్కౌట్ కాలేదు అంతే. ఇప్పుడు నితిన్ ఫోకస్ తన నెక్స్ట్ మూవీ తమ్ముడుపై మళ్లింది. వకీల్ సాబ్ తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఇదే. దీనితో నితిన్ తమ్ముడు చిత్రంపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. రాబిన్ హుడ్ ప్రచార కార్యక్రమాల సమయంలో తమ్ముడు చిత్రం గురించి నితిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ్ముడు మూవీ రేంజ్ వేరు అని నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది అని తెలిపాడు. రాబిన్ హుడ్ చిత్రంతో నితిన్ మార్కెట్ కి చాలా డ్యామేజ్ జరిగింది. ఈ డ్యామేజ్ ని సరిచేసుకోవాలంటే అర్జెంట్ గా హిట్ కావాలి. అందుకే తమ్ముడు చిత్రాన్ని వీలైనంత త్వరగా దించాలని నితిన్ భావిస్తున్నాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా సరైన టైం కోసం ఎదురుచూస్తున్నారు.తాజాగా తమ్ముడు చిత్రానికి రిలీజ్ డేట్ దొరికినట్లు వార్తలు వస్తున్నాయి. జూలై 4న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. అయితే చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఇదే డేట్ కంఫర్మ్ అని త్వరలో అనౌన్స్ మెంట్ ఉంటుందని అంటున్నారు. జూలై 4 మంచి రిలీజ్ డేట్, తమ్ముడు చిత్ర యూనిట్ అంటున్నారు.

# కోడి పందేలు చూసి.. పొలాల్లో ఫస్ట్ నైట్ సీన్ పెట్టాం.. డైరెక్టర్ సంపత్‌నంది షాకింగ్ కామెంట్స్



ఓదెల సినిమా కథ విషయానికి వస్తే.. ఓదెల అనే గ్రామంలో నర హత్యలు జరుగుతుంటాయి. ఈక్రమంలో తిరుపతి (వశిష్ట)ని రాధా (హెబ్బా పటేల్) చంపేస్తుంది. ఆ తర్వాత కొన్నాళ్లకు ప్రేతాత్మగా మారిన తిరుపతి గ్రామానికి వస్తాడు. కొత్తగా పెళ్లైన నవ వధువులను అతను టార్గెట్ చేస్తాడు. ఇలా ఇద్దరు ముగ్గురిని చంపిన తర్వాత గ్రామస్థులు రాధ దగ్గరికి వెళ్లగా ఆమె.. తన సోదరి, నాగసాధువు అయిన భైరవి (తమన్నా భాటియా) ఈ అతీత శక్తితో పోరాడగలదని చెప్తుంది. తిరుపతి ఆత్మను అంతం చేసే లక్ష్యంతో ఓదెల గ్రామంలో భైరవి అడుగుపెడుతుంది. ఇక తిరుపతి నుంచి ఊరి ప్రజల్ని భైరవి ఏవిధంగా రక్షించింది. ఎలా ఎదుర్కొంది అన్నదే సినిమా కథ. ఓదెల-2 చిత్రం ఇటీవల విడుదల కాగా.. సినిమాకు సంబంధించి సక్సెస్ మీట్‌ను రీసెంట్‌గా హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంపత్ నందికి ఓ వ్యక్తి నుంచి ఇంట్రెస్టింగ్ ప్రశ్న ఎదురైంది. ఓదెల గ్రామంలో పెళ్లైన నవ దంపతులకు మొదటి రాత్రిని పంట పొలాల్లో పెడుతుంటారు.. అది మీ రియల్ ఎక్స్‌పీరియన్స్ నుంచి వచ్చిన ఆలోచన అని అడిగారు.. ఈ ప్రశ్నతో అవాక్కైన సంపత్ నంది.. అలాంటిది ఏమీ లేదని సమాధానమిచ్చాడు. తనకు అలాంటి అనుభవాలు ఏమీ లేవని నవ్వుతూ, సిగ్గుపడుతూ సమాధానం ఇచ్చారు. పండల సమయంలో ముఖ్యంగా సంక్రాంతి కోడి పందేలు పొలాల్లో నిర్వహిస్తారు కాదా.. అలానే ఒక్కోచోట ఒక్కో ఆచారం అన్నట్లు ఆ ఆలోచనలో అక్కడ పెట్టినట్లు సంపత్ చెప్పుకొచ్చాడు. వారికి మొక్కజొన్న పొలాల్లో మంచెలు ఉండేవని, అక్కడే పైకి ఎక్కి కూర్చోని తినడం, పడుకోవడం వంటికి చేసేవారని అలా డిఫరెంట్ థాట్‌తో చేసిన సీన్లు అవి అని సంపత్ నంది తెలిపారు. అయితే.. అసలు ఇలాంటి ప్రశ్న అడుగుతారని కూడా గెస్ చేయని సంపత్ నంది.. కాస్త షాక్‌కి గురయ్యాడు.

## రామ్ చరణ్ తో సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ ఏంటి ఇలా అయిపోయాడు



చాలా మంది కొత్త డైరెక్టర్స్ కు పెద్ద హీరోలతో ఒక్క సినిమా అయినా తీయాలని కలలు కంటూ ఉంటారు. ఇండస్ట్రీలోకి వచ్చినప్పటి నుంచి పాన్ ఇండియా స్టార్స్ తో ఒక్క అవకాశం వచ్చినా చాలు.. టాలెంట్ నిరూపించుకోవడానికి అని ఉవ్విళ్లూరుతుంటారు. చేతిలో సాలిడ్ స్క్రిప్ట్ ఉన్నా పెద్ద పెద్ద హీరోల దగ్గరికి వెళ్లాలంటే చాలా మందికి ఆ స్టోరీ వినిపించాల్సి ఉంటుంది. అందిరినీ సంతృప్తి పరిస్తేనే బడా హీరోల దగ్గరకు వెళ్తారు.అలా ఏకంగా మెగా పవర్ స్టార్.. ఇప్పటి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో సినిమా తీసి సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్.. ఇప్పుడెలా ఉంటారని మీరు అనుకుంటున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఉంటాడని మీరు అనుకుంటారు. కానీ ఇప్పుడు ఆ డైరెక్టర్ ఎలా అయిపోయాడో తెలుసా? అసలు చేతిలో సినిమాలు లేని పరిస్థితి.. నమ్మి సినిమా సినిమా చేతిలో పెట్టే నిర్మాత కరువై పోయాడు. మరి ఇంతకీ ఎవరా డైరెక్టర్?సంపత్ నంది.. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా టాలెంట్ ను నమ్ముకుని ఇండస్ట్రీలోకి వచ్చిన కొద్ది మంది డైరెక్టర్స్ లో ఒకరు. ఆయన తొలి సినిమా ఏమైంది ఈవేళ. ఈ మూవీ 2010లో రిలీజై మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా నిలిచింది.

## త్రిషకు లిప్ లాక్ ఇవ్వనని తేల్చి చెప్పిన స్టార్ హీరో

హీరోయిన్ త్రిష్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 20 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో త్రిష నటించింది. ముఖ్యంగా తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. మహేష్ బాబు, ప్రభాస్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి టాప్ హీరోల సరసన నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. యంగ్ హీరోయిన్స్ ఎంట్రీ ఇవ్వడంతో త్రిష హవా తగ్గిపోయింది.అయితే త్రిష ఇటీవలే మళ్లీ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. పొన్నియర్ సెల్వం రెండు పార్ట్‌ల్లో అలరించిన త్రిష, తమిళ స్టార్ హీరో విజయ్ , లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన లియో సినిమాలో హీరోయిన్‌గా నటించింది. లియో సినిమా సక్సెస్ తో త్రిష డిమాండ్ పెరిగిపోయింది. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీ బిజీ అయిపోయింది బ్యూటీ. సౌత్ స్టార్ హీరోలుగా వెలుగు వెలుగుతున్న చిరంజీవి, విజయ్, అజిత్, అయిపోయింది .



# నా గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా..



ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ధామ్ సమీపంలో తన పేరున ఆలయం నిర్మించినట్లు ఆరోపిస్తూ నటి ఉర్వశి రౌతేలా వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, ఆమె సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు, మత పెద్దలు కూడా నటిపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, మత విశ్వాసాలని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ఉర్వశి టీమ్ నుండి వివరణ, ప్రకటన ఈ విషయంపై తన మౌనాన్ని భగ్నం చేస్తూ, ఉర్వశి శనివారం తన బృందం ద్వారా ఖండనను జారీ చేసింది. నటి తన పేరు మీద ఆలయం నిర్మించినట్లు ఎప్పుడూ చెప్పుకోలేదని అధికారిక ప్రకటన నొక్కి చెప్పింది. బదులుగా, ఆమె "ఉత్తరాఖండ్‌లో నా పేరుతో ఒక ఆలయం ఉంది" అని మాత్రమే చెప్పింది. "ఉర్వశి" అనే పేరు చారిత్రక, పౌరాణిక వ్యక్తికి సంబంధించినదే కానీ తనకు కాదని చెప్పింది."ఇది ఉర్వశి రౌతేలా ఆలయం కాదు, నా పేరుతో ఉన్న ఆలయం" అని ఆమె పేర్కొంది. ప్రజలు 'ఉర్వశి' అనే పేరు, 'ఆలయం' అనే పదాన్ని విని, నటి తనను పూజించడం గురించి మాట్లాడుతున్నట్లు భావించారు" అని ప్రకటన స్పష్టం చేసింది. నెటిజన్లు, మీడియా సంస్థలు తన వ్యాఖ్యలను పూర్తిగా అర్థం చేసుకోకుండా తొందరపాటుతో తీర్మానాలకు వచ్చాయని నటి విమర్శించింది.ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఉర్వశిని "దమ్దమి మాయి" అని పిలిచేవారని, ఈ ప్రస్తావన కూడా అనవసరమైన దృష్టిని, తప్పుడు అర్థాలను ఆకర్షించిందని ప్రకటనలో తెలిపారు. దీనిని ధృవీకరించే ప్రచురిత కథనం ఉందని ఆమె బృందం తెలిపింది. తప్పుదారి పట్టించే లేదా అవమానకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఆలయ అధికారుల స్పందన ఈ వివాదం మధ్య, బద్రీనాథ్ ధామ్‌కు చెందిన ఒక పూజారి ఈ గందరగోళాన్ని తొలగించడానికి ముందుకు వచ్చారు. ఉర్వశి చెప్పిన ఆలయం బద్రీనాథ్ సమీపంలో ఉందని, కానీ అది దేవత సతికి అంకితం చేయబడిందని, 108 పవిత్ర శక్తిపీఠాలలో ఒకటిగా గుర్తించబడిందని ఆయన పేర్కొన్నారు. "ఉర్వశి" అనే ఆలయానికి పౌరాణిక ప్రాముఖ్యత ఉందని, నటితో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.చట్టపరమైన ఫిర్యాదు దాఖలుఉర్వశి రౌతేలాపై మత విశ్వాసాలని దెబ్బతీశారనే ఆరోపణలతో ఉత్తరాఖండ్‌లోని పూజారుల సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి ప్రతిగా, నటి తన గురించి "గందరగోళం, తప్పుదారి పట్టించే" వ్యాఖ్యలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని బెదిరించింది.గౌరవం, బాధ్యత కోసం పిలుపుపుకార్లు వ్యాప్తి చేయడానికి లేదా ఆరోపణలు చేయడానికి ముందు వాస్తవాలను ధృవీకరిం చుకోవడం యొక్క ప్రాముఖ్యత ముగిసింది.

## పవన్ కల్యాణ్‌తో సినిమానా అయితే నటించను..షాకిచ్చిన హీరోయిన్



హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు తెలుగులో మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా యూత్‌లో అనుపమ ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది. తన అందం, నటన, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ కేరళ కుట్టి. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అ..ఆ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియం అయిన అనుపమ పరమేశ్వరన్.. ఆ తరువాత యూత్‌ఫుల్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.రామ్, నాగ చైతన్య, నిఖిల్, నాని వంటి యంగ్ స్టార్స్‌తో ఈ అమ్మడు నటించింది. ప్రస్తుతం నాలుగైదు సినిమాలకుపైగానే అనుపమ చేతిలో ఉన్నాయంటే ఆమె డిమాండ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా జోన్నలగడ్డ సిద్దుతో టిల్లు స్కైర్ సినిమాతో అనుపమ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. సిద్దు జోన్నలగడ్డతో రెచ్చిపోయి రొమాన్స్ చేయడంతో అనుపమ పరమేశ్వరన్ ఒక్కసారిగా ట్రెండింగ్‌లో వచ్చింది.గతంలో ఎన్నడు లేనంత హాట్ కనిపించి అభిమానులకు షాకిచ్చింది. టిల్లు స్క్వేర్‌లో ఓ రేంజ్‌లో అందాలు ఆరబోసింది. సిద్దు జోన్నలగడ్డతో లిప్ లాక్‌లతో అమ్మడు రెచ్చిపోయింది. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసిన కూడా అనుపమ రొమాన్స్ గురించే విపరీతమైన చర్చ సాగుతోంది. ప్రేమమ్ మూవీతో అడుగుపెట్టిన గుర్తింపు తెచ్చుకుంది.

# సమంత ప్రియుడు రాజ్ నిడిమోరు గురించి ఈ విషయాలు తెలుసా తిరుపతితో ఆయనకు లింకేంటంటే



సమంతా ప్రియుడు రాజ్ నిడిమోరు : నటి సమంతా తరచూ ప్రేమ వ్యవహారాలలో చిక్కుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు. సినిమాల్లోకి వచ్చిన కొన్ని సంవత్సరాలకే నటుడు సిద్ధార్థ్‌తో ప్రేమలో పడ్డారు. ఇద్దరూ జంటగా చాలా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వీరి ప్రేమ పెళ్లి వరకు వెళ్లి చివరి నిమిషంలో ఆగిపోయిందని వార్తలు వచ్చాయి. సిద్ధార్థ్‌తో విడిపోయిన తర్వాత నటనపై దృష్టి పెట్టిన సమంతా, తెలుగు, తమిళంలో అగ్ర హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.విడాకుల్లో ముగిసిన సమంతా మొదటి పెళ్లి

ఈలోగా నటుడు నాగ చైతన్యతో సమంతా ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాలు అంగీకరించడంతో 2017లో వీరి వివాహం ఘనంగా జరిగింది. నాలుగేళ్లకే వీరి వైవాహిక జీవితం ముగిసింది. 2021లో నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత నాగ చైతన్య నటి శోభితను రెండో పెళ్లి చేసుకున్నారు.నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్న తర్వాత, ఇప్పుడు సమంతా కూడా రెండో పెళ్లికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం రాజ్ నిడిమోరు. ఇటీవల సమంతా, రాజ్ కలిసి చాలా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.దీంతో వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. రాజ్‌తో కలిసి పికిల్ బాల్ పోటీ చూసిన సమంతా, ఇటీవల ఆయనతో కలిసి తిరుపతికి వెళ్లారు. దీంతో వీరి ప్రేమ వ్యవహారం చర్చనీయాంశమైంది.ఎవరీ రాజ్ నిడిమోరు? తిరుపతికి ఆయనకు సంబంధం ఏంటి?రాజ్ నిడిమోరు దర్శక ద్వయంలో ఒక దర్శకుడు. వీరిద్దరు కలిసే సినిమాలు రూపొందిస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో విజయవంతమైన 'ది ఫ్యామిలీ వహించారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656